# అగ్రనేత

తెలుగు దిన పత్రిక

TELTEL/2015/66279

రంగారెడ్డి | సంపుటి: 09 సంచిక :111 | ఎడిటర్ : ఉప్పుగల్ల సంతోష్ కుమార్ | తేది: మంగళవారం 25-06-2024 | పేజీలు:4 వెల: 2.00


## కొత్త పెన్షన్ కోసం దరఖాస్తులు..కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు

నిజామాబాద్,జూన్ 24 : అన్ని వర్గాలకు పెన్షన్లను ఇస్తున్నారు. దీంతో అందిరలో ఆశలు కలుగుతున్నాయి. అలాగే ఇచ్చే పెన్షన్లు భారీగా పెంచింది. ఇప్పుడు ఇంటి కోసం ఐదు లక్షలు ఆర్థిక సాయం చేస్తామని ప్రకటించారు. ఈ క్రమంలో తామూ అర్హులైన వారమేనంటూ పలువురు మండల కార్యాలయాల చుట్టూ దరఖాస్తులు చేతబట్టుకొని తిరుగుతున్నారు.బీడీ కార్మికుల్లో అధికశాతం నిరక్షరాస్యులుండడంతో ఆధార్‌కార్డులో పుట్టిన తేదీ నమోదై లేకపోవడం, అలాగే పీఎఫ్ ఖాతాలో ఒక పేరు, ఆధార్‌కార్డుల్లో మరొక పేరు ఉండడంతో పింఛన్ల కోసం దరఖాస్తు చేసే సమయంలో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. దీంతో ఆధార్‌కార్డుల్లో మార్పుల కోసం బీడీ కార్మికులు నానా అవస్థలు పడుతున్నారు. మార్పుల కోసం మీసేవ కేంద్రాలకు నేరుగా వెళ్తే నిర్వహకులు ధ్రువీకరణ పత్రాల పేరుతో ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు వాపోతున్నారు. దీంతో దళారులను ఆశ్రయించి వేలాది రూపాయలు ముట్టజెప్పుతున్నారు. ఎంపీడీవో, మున్సిపల్ కార్యాలయాల్లో సిబ్బంది ఆశావహుల నుంచి దరఖాస్తులు తీసుకుని పక్కన పెడుతున్నారు.

# టార్గెట్ 2047 .. వికసిత భారత్ లక్ష్యం



న్యూఢిల్లీ,18వ లోక్‌సభ తొలి సమావేశాలు సోమవారం ప్రారంభం అయ్యాయి. కొత్తగా ఎన్నికైన సభ్యులంతా పార్లమెంట్ భవనానికి వచ్చారు. వరుసగా మూడోసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన నరేంద్ర మోదీ పార్లమెంట్‌లోకి అడుగుపెట్టారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ పలు అంశాలను వెల్లడించారు. దేశానికి మూడోసారి సేవచేసే భాగ్యాన్ని కల్పించినందుకు ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. రాజ్యాంగాన్ని గౌరవిస్తూ నిర్ణయాలు తీసుకుంటామని అన్నారు. కొత్త పార్లమెంట్ భవనంలో 18వ లోక్‌సభ సమావేశం అవుతోందని, సంతోషంగా ఉందన్నారు. కొత్తగా ఎన్నికైన సభ్యులకు స్వాగతం పలికారు.

కొత్త ఆశలు, మరింత ఉత్సాహంతో..

ప్రపంచంలో అతిపెద్ద ఎన్నికల ప్రక్రియ నిర్వహించాం. 65 కోట్ల మంది ఓటర్లు ఈ ప్రక్రియలో పాల్గొన్నారు. మా విధానాలకు, అంకితభావానికి జనామోదం లభించింది. ప్రజలు మాకు వరుసగా మూడోసారి సేవచేసే అవకాశం కల్పించారు. ఇది చాలా పవిత్రమైన రోజు. కొత్త సభ్యులకు స్వాగతం. కొత్త ఆశలు, కొత్త ఉత్సాహంతో ముందుకు సాగాలి. అందరి సహకారంతో భరతమాత సేవలో పాల్గొంటాం. కొత్త లక్ష్యాలను చేరుకోవడానికి మనమంతా కృషి చేయాలి. 2047 వికసిత్ భారత్ సంకల్పం, లక్ష్యాన్ని నెరవేర్చే దిశగా సాగుతాం. రాజ్యాంగానికి గౌరవం ఇస్తూ నిర్ణయాలు తీసుకుంటాం. కొత్త లక్ష్యాలను నిర్దేశించుకుని ముందుకు సాగుతాం. భారత ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేలా కృషి చేస్తాం' అని మోదీ స్పష్టం చేశారు.

జనహితం కోసం మరింతగా పనిచేయాలి

ఎమర్జెన్సీ ద్వారా ప్రజాస్వామ్యంపై పడిన మచ్చకు రేపటితో 50 ఏళ్లు అని ప్రధాని మోదీ ఈ సందర్భంగా గుర్తు చేశారు. అప్పట్లో ప్రజలను జైళ్లలో వేసినట్లు చెప్పారు. 50 ఏళ్లకిందట జరిగిన తప్పు మరెవరూ చేయకూడదన్నారు. మూడో దఫాలో మూడు రెట్లు అధికంగా పనిచేస్తామని ఈ సందర్భంగా మోదీ పునరుద్ఘాటించారు. జనహితం కోసం సభ్యులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని సూచించారు. 18వ లోక్‌సభలో విపక్షం బాధ్యతాయుతంగా వ్యవహరించాలని వ్యాఖ్యానించారు.

# జూనియర్ డాక్టర్ల నిరవధిక సమ్మె..



హైదరాబాద్: రాష్ట్రవ్యాప్తంగా జూనియర్ డాక్టర్లు నిరవధిక సమ్మె (జూనియర్ డాక్టర్ల సమ్మె) చేస్తున్నారు. ఎమర్జెన్సీ సేవలు మినహా మిగిలిన అన్ని రకాల విధులను బహిష్కరించారు. దీంతో ఓపీ సేవలు, ఎలక్టివ్ సర్జరీలు, వార్డ్ డ్యూటీలు నిలిచిపోయాయి. తమ డిమాండ్లు పరిష్కారమయ్యేంత వరకు తగ్గేది లేదని జూనియర్ డాక్టర్లు స్పష్టం చేస్తున్నారు. దాదాపు 4 వేల మంది సమ్మెలో పాల్గొంటున్నామని తెలిపారు. స్టయిఫండ్ చెల్లింపులతోపాటు 8 డిమాండ్‌లను పరిష్కరించాలని ఈ నెల 19న ప్రభుత్వానికి సమ్మె నోటీసులు ఇచ్చామన్నారు. గత నాలుగు రోజులుగా నిరసన తెలుపుతున్నప్పటికీ వైద్యశాఖ మంత్రి కానీ, ప్రభుత్వం కానీ పట్టించుకోలేదని జూడాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే నిరవధిక సమ్మెకు దిగామన్నారు.గత నెల 20న కూడా ప్రభుత్వానికి సమ్మె నోటీసు ఇచ్చారు. 21నతోపాటు చర్చలు జరిపి హామీ ఇవ్వలేదు సమ్మె విరమించారు. నెల గడుస్తున్నా ఒక్క హామీ కూడా నెరవేర్చకపోవటంతో ఈ నెల 19న మరోసారి సమ్మె నోటీసు ఇచ్చారు. మరుసటి రోజు నుంచి తమ నిరసనను వివిధ రూపాల్లో తెలియజేశారు. నల్ల రిబ్బన్లు, డ్రెస్ వేసుకొని విధులకు హాజరుకావటం ప్రస్తుతం ఉంది. ఆదివారం కండ్లకు నల్లగంతలు కట్టుకొని నిరసన తెలిపారు. అయినా చేర్చలేదు. వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ పట్టించుకోలేదు. దీంతో తాము నిరవధిక సమ్మెకు వెళ్తున్నట్లు తెలిపారు.

జూనియర్ డాక్టర్ల డిమాండ్లు ఇవే..

- ప్రతి నెల 10వ తేదీలోగా స్టైపెండ్ జమచేసేలా గ్రీన్ ఛానల్ ఏర్పాటు చేయాలి.
- సూపర్ స్పెషాలిటీ సీనియర్ రెసిడెండ్లకు రూ.1.25 లక్షల గౌరవ వేతనం ఇవ్వాలి.
- పదేండ్లు సిద్ధంగా ఎంబీబీఎస్‌లో 15 శాతం ఉమ్మడి కోటాను తెలంగాణ విద్యార్థులకేలా ఉత్తర్వులు ఇవ్వాలి.
- ప్రభుత్వ దవాఖానల్లో భద్రతపై ప్రభుత్వం దృష్టిపెట్టాలి. పోలీసులతో భద్రత కల్పించాలి.
- హాస్టల్ భవనాలను నిర్మించకపోవటంతో పీజీ విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వెంటనే నిధులు విడుదల చేసి పనులు ప్రారంభించాలి.
- ఉస్మానియా దవాఖానకు కొత్త భవనం నిర్మించాలి.
- ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో మౌలిక వసతులు కల్పించాలి.
- కాకతీయ మెడికల్ కాలేజీ క్యాంపస్‌లో అంతర్గత రోడ్లు వేయాలి.

# తెలంగాణలో 42మంది ఐఏఎస్‌ల, ఇద్దరు ఐపీఎస్‌ల బదిలీ...

హైదరాబాద్: రాష్ట్రంలో భారీగా ఐఎస్‌ల బదిలీలు జరిగాయి. ఒకేసారి 44 మంది అధికారులను ప్రభుత్వం ట్రాన్స్‌ఫర్ చేసింది. ఆర్థిక శాఖ ముఖ్యకార్యదర్శిగా సుల్తానియాను నియమించింది. ఆయనకు ప్రణాళికశాఖ ముఖ్యకార్యదర్శిగా అదనపు బాధ్యతలు అప్పగించారు. గ్రామీణాభివృద్ధి ముఖ్యకార్యదర్శిగా కూడా ఆయన కొనసాగనున్నారు. ఈమేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి జీవో విడుదల చేశారు. చేనేత, హస్తకళల ముఖ్యకార్యదర్శిగా శైలజా రామయ్యను బదిలీ చేశారు. ఆమెకు హ్యాండ్‌లూమ్స్, టీజీసీవో హ్యాండ్‌క్రాఫ్ట్స్ ఎండీగా అదనపు బాధ్యతలు అప్పగించారు. జీహెచ్‌కి అదనపు కమిషనర్‌గా ఆమ్రపాలికి బాధ్యతలు అప్పగించారు. ఇప్పటివరకు ఆ స్థానంలో కొనసాగిన రొనాల్డ్ రోస్‌ను విద్యుత్ శాఖ కమిషనర్ శాఖగా ట్రాన్స్‌ఫర్ చేశారు. ఆయనకు జెన్‌కో, ట్రాన్స్‌కో సీఎండీగా అదనపు బాధ్యతలు కేటాయించారు.ఇక పాఠశాల విద్యాశాఖ కమిషనర్‌గా ఉన్న శ్రీదేవసేన కళాశాల, టెక్నికల్ ఎడ్యుకేషన్ కమిషనర్‌గా బదిలీ చేశారు. పశుసంవర్ధకశాఖ ముఖ్య కార్యదర్శిగా సవ్యసాచి ఘోష్, కార్మిక, ఉపాధి శిక్షణశాఖ ముఖ్య కార్యదర్శిగా సంజయ్ కుమార్, యువజన సర్వీసులు, పర్యాటక, క్రీడలశాఖ ముఖ్య కార్యదర్శిగా వాణిప్రసాద్, పర్యాటక, పర్యావరణశాఖ ముఖ్యకార్యదర్శిగా అహ్మద్ నదీమ్ నియమించారు. ఆయనకు టీపీటీఆర్ఐ



డీజీగా అదనపు బాధ్యతలు అప్పగించారు. ట్రాన్స్‌కో, జెన్‌కో సీఎండీగా ఉన్న రిజ్వీని వాణిజ్య పన్నులు, ఎక్సైజ్ శాఖ ముఖ్యకార్యదర్శిగా బదిలీ చేశారు. జీఏడీ ముఖ్యకార్యదర్శిగా సుదర్శన్‌రెడ్డిని నియమించారు. దాసరి హరిచందనను రోడ్లు, భవనాల శాఖ ప్రత్యేక కార్యదర్శిగా, హెచ్‌ఎండీఏ కమిషనర్‌గా సర్ఫరాజ్ అహ్మద్‌ను నియమించారు.

# ఎమ్మెల్యే సంజయ్‌ని జగిత్యాలలో తిరుగనివ్వం




హైదరాబాద్ : కేసీఆర్, బీఆర్ఎస్‌ను ఎమ్మెల్యే సంజయ్‌కుమార్(ఎమ్మెల్యే సంజయ్ కుమార్) మోసం చేశారు. కష్ట కాలంలో పార్టీని చేసి స్వార్థంతో కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యే సంజయ్‌ని జగిత్యాలలో తిరుగని వ్వమని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్(కొప్పుల ఈశ్వర్) మోసం చేశారు. సంజయ్ కాంగ్రెస్ పార్టీలో చేరడాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ శ్రేణులు ఎమ్మెల్యే సంజయ్ ఇంటిని ముట్టడించారు. జగిత్యాల జిల్లా పెద్ద ఎత్తున ధర్నా జరిగింది. దిష్టి బొమ్మలనుతగులబెట్టారు. ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసిన నినాదాలు చేశారు.ఈ సందర్భంగా కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ.. ఉద్యమంలో పాల్గొనకున్నా ఆయనకు కేసీఆర్ పిలిచి మరీ టికెట్ ఇచ్చారు. ఎమ్మెల్సీ కవిత చంటిపిల్లాడిలా అతడిని ఊరూరు తిప్పి ఎమ్మెల్యేగా గెలిపించారు. కేసీఆర్ నమ్మకాన్ని వమ్ము చేసి జగిత్యాల ప్రజలను సంజయ్ మోసం చేశాడని ఆరోపించారు. రూ.40 కోట్లు తీసుకొని కాంగ్రెస్‌లో చేరాడని. అధికారం కోల్పోగానే పోచారం శ్రీనివాస్ రెడ్డి, కడియం శ్రీహరి పార్టీని వీడటం దారుణమన్నారు.పోచారానికి కేసీఆర్ ఎంతో విలువ ఇచ్చారని గుర్తు చేశారు. వ్యక్త స్వార్థంతో పార్టీ మారగత దృశ్యం. పార్టీ ఫిరాయింపులను సీఎం రేవంత్ రెడ్డి వెంటనే ఆపాలన్నారు. ఎమ్మెల్యే సంజయ్ తన పదవికి రాజీనామా చేసి భేషరతుగా ప్రజలకు క్షమాణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేదంటే జగిత్యాలలో తిరుగనివ్వమని హెచ్చరిక.

జీవన్ రెడ్డి రాజీనామా?

కాగా, మరోవైపు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అలకబూనారు. జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పార్టీలో చేర్చుకోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన చేరికపై పార్టీ అధిష్ఠానం కనీసం తనకు సమాచారం ఇవ్వలేదని అసనం వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో తన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసే అవకాశం తెలుస్తున్నది. కాగా, సంజయ్ చేరికపై కాంగ్రెస్ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో సోమవారం ఉదయం నుంచే జీవన్‌రెడ్డి ఇంటికి పార్టీ నాయుడులు భారీ సంఖ్యలో చేరుతున్నారు. అయితే ఈ విషయంలో పార్టీ అధిష్ఠానం ఆయనతో మాట్లాడుతున్నట్లు సమాచారం.

# ఫిరాయింపు ఎమ్మెల్యేలపై అనర్హతకు బీఆరెస్ వ్యూహం..




హైదరాబాద్ : ప్రజాతీర్పును అపహాస్యం చేసేలా తమ పార్టీ వీడి కాంగ్రెస్‌లో చేరుతున్న ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయించేందుకు బీఆరెస్ ప్రయత్నాలు చేస్తుంది. పార్టీ మారిన బీఆరెస్ ఎమ్మెల్యేలను అనర్హులుగా ప్రకటించాలంటూ సుప్రీంకోర్టులో న్యాయపోరాటం చేయాలని బీఆరెస్ అధినేత కేసీఆర్ ఆలోచిస్తున్నట్లుగా గులాబీ వర్గాల కథనం. ఇప్పటికే ఎమ్మెల్యే దానం నాగేందర్ కాంగ్రెస్‌లో చేరి మూడు నెలలు పూర్తికావస్తుంది. దానంపై అనర్హత వేటు వేయాలంటూ అటు అసెంబ్లీ స్పీకర్‌కు ఫిర్యాదు చేయడంతో పాటు ఇటు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. బీఆరెస్ వేసిన ఈ పిటిషన్‌పై ఈ నెల 27న వాదనలు కొనసాగనున్నాయి. సుప్రీం కోర్టు గతంలో ఇచ్చిన తీర్పు ప్రకారం మూడు నెలల్లో అనర్హత పిటిషన్‌పైన స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని నిబంధన ఉంది.అలాగే సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పులోని పేరా నెంబర్ 30, 33 ప్రకారం హైకోర్టు వెంటనే నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉంది. హైకోర్టు వెంటనే దానంపై అనర్హత వేటు వేయకుంటే సుప్రీంకోర్టుకు వెళ్లాలని బీఆరెస్ భావిస్తుంది. సుప్రీంకోర్టుకు వెళ్లే విషయమై బీఆరెస్ లీగల్ టీమ్ కసరత్తు చేస్తుంది. దానం నాగేందర్‌తో పాటు పార్టీ మారిన ఎమ్మెల్యేలపైన ఒకేసారి సుప్రీంకోర్టుకు వెళ్లాలని బీఆరెస్ వ్యూహ రచన చేస్తుందని పార్టీ వర్గాల సమాచారం. అయితే గతంలో 2014, 2018అసెంబ్లీ ఎన్నికల పిదప టీడీపీ, కాంగ్రెస్‌ల నుంచి పెద్ద ఎత్తున ఎమ్మెల్యేలను చేర్చుకున్న క్రమంలో ఆ పార్టీలు ఎదుర్కోన్న పరిస్థితినే ఇప్పుడు బీఆరెస్ ఎదుర్కోంటుంది. ఆనాడు అనర్హత వివాదంపై టీడీపీ, కాంగ్రెస్‌లు సాగించిన ప్రయత్నాలకు ఎలాంటి ఫలితాలొచ్చాయో ఇప్పుడు బీఆరెస్‌కు అవే ఫలితాలుంటాయని ఇందులో పెద్దగా మార్పులేమి ఉండకపోవచ్చని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

# నిమ్స్ హాస్పిటల్లో ఈశ్వరమ్మకు ఉపముఖ్యమంత్రి భట్టి పరామర్శ ..

హైదరాబాద్,నాగర్ కర్నూలు జిల్లా కొల్లాపూర్ మండలం మొలచింతలపల్లికి చెందిన చెంచు గిరిజన మహిళ ఈశ్వరమ్మ పై జరిగిన అత్యాచారం ఘటన అమానవీయమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న బాధితురాలు ఈశ్వరమ్మను కుటుంబ సభ్యులను నేటి ఉదయం పరామర్శించిన అనంతరం ఆయన స్థానికంగా మంత్రి జూపల్లితో కలిసి మీడియాతో మాట్లాడారు.మానవత్వం ఉన్న ప్రతి ఒక్కరు తలదించుకునే ఘటన ఇది అని పేర్కొన్నారు. యావత్ సమాజం తీవ్రంగా ఖండించాల్సిన అంశం ఇది అన్నారు. ఘటన సమాచారం తెలిసిన వెంటనే మంత్రి జూపల్లి కృష్ణారావు బాధితురాలను నాగర్ కర్నూల్ ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించారని, మెరుగైన చికిత్స కోసం నిమ్స్ ఆస్పత్రికి సైతం తరలించారని వివరించారు. ఘటన విషయాన్ని మంత్రి జూపల్లి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లారని తెలిపారు. ఎంత ఖర్చైనా పర్వాలేదు ఈశ్వరమ్మ తిరిగి పూర్తిగా ఆరోగ్యంతో కోలుకునే వరకు ఉచితంగా ప్రభుత్వం వైద్య సహాయం అందిస్తుందని డిప్యూటీ సీఎం తెలిపారు.ఇల్లు లేని పక్షంలో ఇందిరమ్మ ఇల్లు, ఇద్దరు పిల్లలను ఆశ్రమ పాఠశాలలో వారు ఎంతవరకు చదువుకుంటాం అంటే అంతవరకు చదివిస్తామని తెలిపారు. సాగుకు వ్యవసాయ భూమి కేటాయించడం వంటి అన్ని చర్యలు ప్రభుత్వపరంగా చేపడతామన్నారు. ఈశ్వరమ్మ ఘటనలో సమీప బంధువులైన బావ, అక్క తోబాటు బయట ఒకరు ఇద్దరు ఉన్నట్టు సమాచారం ఉందని తెలిపారు. నిందితులను ఇప్పటికే రిమాండ్ కు తరలించారని, ఈ ఘటనలో పూర్తి సమాచారం సేకరించి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు తెలిపారు. రాష్ట్రంలో మరోసారి ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా బాధ్యులపై కఠిన చర్యలకు ఆదేశించినట్టు తెలిపారు. మీడియా సమావేశానికి ముందు ఆసుపత్రిలో ఈశ్వరమ్మ తో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. ప్రస్తుతం అందుతున్న వైద్య సహాయం గురించి డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన చికిత్స అందించాలని, పూర్తి ఆరోగ్యంగా కోలుకున్న తర్వాతే డిశ్చార్జ్ చేయాలని వైద్య అధికారులను కోరారు.

శ్రీశైలం పవర్ హౌజ్ లో

నిమ్స్ నుంచి భట్టి విక్రమార్క శ్రీశైలం బయలు దేరారు%ొ% మధ్యాహ్నం



శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ టన్నెల్ పవర్ హౌస్ సెంటర్‌ను సందర్శించనున్నారు%ొ% అధికారులకు సూచనలు ఇవ్వనున్నారు. ఆ తర్వాత రెండు గంటల నుంచి మూడు గంటల వరకు విద్యుత్ ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహిస్తారు. సాయంత్రం 5 గంటలకు పవర్ హౌస్ నుంచి బయలుదేరి రాత్రి 8 గంటలకు హైదరాబాద్ చేరుకుంటారు.

### బిసి హాస్టళ్లలో సమస్యల తిష్ట

కర్నూలు,సంక్షేమ హాస్టల్ విద్యార్థులను సమస్యలు వేధిస్తున్నాయి. హాస్టల్ నిర్వహణ అంతా అక్కడి సిబ్బందే చూసుకుంటున్నట్లు తెలుస్తోంది. విద్యార్థులకు వడ్డించే మెనూ కూడా సక్రమంగా ఇవ్వడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. పలుచోట్ల తాగునీరు లేక విద్యార్థులు నానా అవస్థలు పడుతున్నారు. భోజనం సమయంలో గుక్కెడు నీటి కోసం పక్కవారిని ఆశ్రయించి దాహం తీర్చుకుం టున్నారు. విద్యార్థులు ఎక్కువగా ఆరుబయట తీరుగుతున్నా పట్టించుకునే వారు కరువయ్యారు. ఈ సమయంలో జరగరాని ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నట్లు ప్రజలు ఆరోపిస్తున్నారు. హాస్టల్లో దోమల బెడదతో విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. జర్వాలు వచ్చి బాధపడుతునా సరైన చికిత్స అందడం లేదని ఆరోపిస్తున్నారు. మరుగుదొడ్లు ఉన్నా వాటిని సక్రమంగా వినియోగించుకోవడం లేదు. రాత్రి సమయంలో విద్యార్థులు అరుబయటకు వెళ్లి ప్రమాదంలో తెచ్చుకొనే పరిస్థితి ఉంది. ఇప్పటికైె ఉన్నతాధి కారులు స్పందించి సమస్యలను పరిష్కారించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

# తెలుగులో ప్రమాణం చేసిన రామ్మోహన్ నాయుడు

న్యూఢిల్లీ,18వ లోక్‌సభ తొలి సమావేశాలు కొనసాగుతున్నాయి. సభ్యులతో ప్రొటెం స్పీకర్ భర్తృహరి మహతాబ్ ప్రమాణం స్వీకారం చేయిస్తున్నారు. తొలుత ప్రధాని మోదీ వారణాసి ఎంపీగా ప్రమాణం చేశారు. అనంతరం కేంద్రమంత్రులు, ఇతర సభ్యులు ప్రమాణం చేస్తున్నారు. ఈ క్రమంలో కేంద్ర మంత్రి కింజరాప్ రామ్మోహన్ నాయుడు తెలుగులో ప్రమాణ స్వీకారం చేశారు.ఈరోజు 280 మంది ఎంపీలు ప్రమాణం చేయనున్నారు. మిగిలిన వారు మంగళవారం ప్రమాణ స్వీకారం చేస్తారు. అనంతరం స్పీకర్ ఎన్నికకు నామినేషన్ కార్యక్రమం మొదలవుతుంది. ఈ నెల 26న స్పీకర్ ఎన్నిక పూర్తవుతుంది. 27న రాజ్యసభ సమావేశాలు కూడా ప్రారంభమవుతాయి. అదే రోజు ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ప్రసంగించనున్నారు.ఇక సభ ప్రారంభం కాగానే కేరళలోని వయనాడ్ స్థానానికి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేసిన రాజీనామాను స్పీకర్ ఆమోదించారు. ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో రాహుల్ వయనాడ్‌తో పాటు రాయ్‌బరేలీ నుంచి కూడా విజయం సాధించిన విషయం తెలిసిందే. దాంతో ఆయన వయనాడ్ సీటును వదులుకొని రాయ్‌బరేలి



ఎంపీగా కొనసాగేందుకు నిర్ణయించుకున్నారు.

## సంపాదకీయం

**మంగళవారం 25-06-2024**

# ఏం తక్కువ చేసిండు కేసీఆర్!

ఈ ప్రశ్న పోచారం శ్రీనివాస్‌రెడ్డికి మాత్రమే కాదు... ఇప్పటికీ కేసీఆర్‌ను అనుమానపు దృక్కులతో చూస్తున్న కొందరు తెలంగాణ సమాజపు సభ్యులకు వేస్తున్నా. నిజానికి ఈ ప్రశ్న మనందరమూ వేసుకోవాలి. అద్దం ముందు నిలబడినపుడు అడగాలి మనం! బయలుపడక, లోపల్లోపలే తాబేలు తలలాగా ముడుచుకొని పోయిన అంతఃకరణను అడగాలి!కేసీఆర్ పదేండ్ల తన పాలనలో, తాను సృష్టించిన చిత్రాన్ని ఎంతగా దౌడు తీయించిన్రు అనేది మనందరి కండ్ల ముందున్న వాస్తవం. అది ఇంటిలోని కరెంటు వెలుగు కావొచ్చు, కండ్లలోని భవిష్యత్తు ఆశ కావొచ్చు, ఎడతెగక పారే మంచినీళ్ల పైపు కావొచ్చు, కడుపు నిండా పొలాలను తడిపే జీవధార కావొచ్చు! కంటివెలుగు కేసీఆర్ కిట్, దళితబంధు, రైతుబంధు, కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, డిగ్రీ స్థాయికి ప్రభుత్వ దవాఖానాలు, సమీకృత కలెక్టరేట్‌లు, ఇట్లా ఇప్పటికీ ఆషామాషీగా జరగలేదు. మహోన్నత లక్ష్యంతో, మేగ్నానిమిటీతో చేసిన్రు కేసీఆర్.నేడు రేవంత్ రెడ్డి పాలనలో ఏ ఒక్కటీ దక్కడం లేదు. కేసీఆర్ ఆనవాళ్లను చెరిపే ప్రయత్నంలో మన అందరి కలలనే చెరిపి వేస్తున్నారాయన. రాష్ట్రమంతా అరాచకం ప్రబలింది. బెదిరింపులు, వసూళ్లు, హత్యలు, అత్యాచారాలు యథేచ్ఛగా సాగుతున్నాయి. పోలీస్ స్టేషన్లలో కూచొని కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు సెటిల్మెంట్లు చేస్తున్నారు. సహచర ఉద్యోగినులపైనే అత్యాచారాలు చేయడానికి కూడా వెనుకాడటం లేదు పోలీసులు. శాంతిభద్రతలు లుప్తమై జనం పట్టపగలు నడిరోడ్లపై కొట్టుకు చస్తున్నారు. పోలీసు వ్యవస్థను చక్కదిద్దే తీరిక హోంమంత్రి కూడా అయిన సీఎంకు లేదు. ఎంతసేపూ క్షుద్ర రాజకీయం తప్ప ఆయనకు మారేది పట్టదు. ఆవు చేనులో మేస్తుంటే దూడ గట్టున మేస్తదా? తమ రోల్‌మోడల్‌ను చూసుకొని మంత్రివర్గ సహచరులు రెచ్చిపోతున్నారు. హక్కులు అడిగినవాళ్లను చెప్పుతో కొడతారు. అధికారులపై కాగితాలు విసిరివేస్తున్నారు. అదుపుతప్పిన పాలనలో ప్రజా సమూహంలోని అసాంఘిక శక్తులకు ఎందుకు భయం ఉంటుంది? కాబట్టే విచ్చలవిడి తనం రాజ్యమేలుతున్నది.దీనినేనా 'అద్భుత పాలన' అన్నరు మీరు పోచారం సారూ?! ఎందుకింత స్వీయహననం!'దొంగలు కొందరు పోయారు, పోనీ. నికార్సయిన నాయకులు ఉన్నారు మన దగ్గర. ఎమ్మెల్యేలుగా, మంత్రులుగా పదవులు అనుభవించి, ఆస్తులు కూడబెట్టుకొని, కష్టకాలంలో పార్టీని వదలిపోవడం మానవత్వం కాదు. ఇపుడు కేసీఆర్‌కు ధైర్యం, బలం ఇచ్చే అసలైన నాయకులు, కార్యకర్తలు ఎంతోమంది ఉన్నారు బీఆర్‌ఎస్‌లో...' అని ఈ మధ్యనే అంటిరే? ఇంతలోనే ఏం జరిగిందో మరి, ఇన్నేళ్ల తమరి ఇమేజ్‌ను పాతాళం లోతు పాతిపెట్టారు!రేవంత్ 'అద్భుత పాలనలో'... ఉచిత బస్సు తప్ప ఒక్కటంటే ఒక్క హామీని కూడా నెరవేర్చలేదు కాంగ్రెస్ ప్రభుత్వం. దేవుళ్ల మీద ఒట్టు పెట్టి మరీ ఆగస్టు 15కు పలుమార్లు వాయిదా వేసిన రుణమాఫీకి అతీగతీ లేదు. రుణమాఫీ సహా రైతుబంధు కూడా ఎగవేయడానికి మంత్రివర్గ ఉపసంఘం వేసి, అదేదో ఘనకార్యంలాగ ప్రెస్‌మీట్ పెట్టి చెప్పుకున్నారు. దేశాన్ని మొత్తం తన అనుయాయులకు దోచిపెట్టే మోదీ-షా ద్వయం మన సింగరేణిలో యథేచ్ఛగా వేలం పాటలు పాడుతూ ఉంటే, ఈ రాష్ట్ర ప్రయోజనాలను వేలం వేస్తున్నారు రేవంత్ రెడ్డి.తమ మంత్రిత్వశాఖలపై మంత్రులకు పట్టు లేదు. వారికి తెలియకుండా జరుగుతున్నాయి. పక్క రాష్ట్రం నుంచి వచ్చే ఆదేశాలు అమలుచేస్తూ చడీ చప్పుడూ లేకుండా జీహెచ్‌పీ కూల్చివేతలు చేస్తున్నారు. ఎక్సైజ్ మంత్రికి తెలియకుండా మద్యం కంపెనీలు చీప్ బ్రాండ్‌తో ముంచెత్తుతున్నాయి. అరాచకత్వం తారా స్థాయిలో ఉంటే కాంగ్రెస్ సంస్కృతి విష ఫలితాలు మనందరం అనుభవిస్తూ ఉంటాం. అయినా, పోచారం శ్రీనివాస్‌రెడ్డి రేవంత్ పాలన పట్ల వ్యామోహ పడ్డారట. చిత్రమేమంటే, 'పోచారం వ్యవసాయ రంగానికి ఎనలేని సేవలందించారని, వ్యవసాయరంగ ప్రగతి కోసం ఆయన సలహాలు స్వీకరిస్తాం' అని ఆయన చేరిన సందర్భంలో రేవంత్ అన్నారు. మంత్రి వ్యవసాయ పోచారంకు కీర్తి కిరీటాలు వచ్చింది కేసీఆర్ పాలనలోనే! స్వాతంత్ర్యం వచ్చిన ఏడున్నర దశాబ్దాల కాలంలో కనీవినీ ఎరుగని రీతిలో దేశంలోనే అగ్రగామి వ్యవసాయోత్పత్తి రికార్డు తెలంగాణకు, పోచారంకు సాధించి పెట్టింది కేసీఆర్ దర్శనికత, చిత్తశుద్ధి, దృఢ సంకల్పం, విధానాలు, నిర్ణయాలు, కార్యాచరణ!ఎవరినీ తక్కువ చేయటం నా ఉద్దేశం కాదు గానీ, పోచారం స్థానంలో ఎవరున్నా కేసీఆర్ అదే రీతి ఫలితాలు సాధించిపెట్టేవారు. అనంతర కాలంలో నిరంజన్‌రెడ్డి వ్యవసాయ మంత్రిగా ఉన్నపుడు ఒరవడి కోసం తిరుగులేని దృష్టాంతం!మరి తనకు గాని, వ్యవసాయానికి గాని కేసీఆర్ పాలనలో ఏం తక్కువ పేరు పార్టీ మారినట్టు పోచారం? రేవంత్ రెడ్డి 'అద్భుత అభివృద్ధి' ఎక్కడ కనిపించింది ఆయనకు? కరెంటు లేక, నీళ్లు రాక, రైతుబంధు దక్కక అల్లల్లాడుతున్నది రైతాంగం. కష్టపడి పండించిన పంటను కొనండి అంటూ మంత్రుల, అధికారుల కాళ్లపైన పడుతున్న దైన్యం మనందరికీ కనపడింది. ప్రజలకు అందని అసలు సిసలైన దొరల పాలన, గడీల పాలన రేవంత్ ఆపని కాంగ్రెస్ ప్రభుత్వంలో చవి చూస్తున్నది తెలంగాణ. దొరతనం ఒక కులానికి చెందినది కాదు, ఆధిపత్య ధోరణికి సంబంధించినది! యాదగిరి లక్ష్మీనరసింహుని సమక్షంలోనే ఒక దళిత మంత్రిని, ఒక బీసీ మంత్రిని నేలపై కూచోపెట్టిబీ సీఎం దంపతులు సహా నలుగురు రెడ్లు కుర్చీలలో కూర్చోవడం కంటే దొరతనం ఏముంటుంది? నిన్నటి దృశ్యం కూడా ఒకసారి రివైండ్ చేసి చూడండి. రేవంత్‌రెడ్డి డాంబికంగా, దర్జాగా సోఫాలో వెనక్కి ఆనుకొని భగవంతుడి పోజులో కూచుంటే, పోచారం ఒద్దికగా కూచుని ఉన్నారు. కేసీఆర్ దగ్గర ఎపుడైనా జరిగిందా అట్లా? 'తమరు' తప్ప వేరే సంబోధన ఎరుగుదురా పోచారం అయినా, కేకే అయినా?!ఇతర కులాల దాకా ఎందుకు, 'పేద రెడ్లను కూడా మా ఇంట్లోకి రాణీయం' అని ఇదే రేవంత్ అన్న వీడియోలు ఉన్నాయి కదా పబ్లిక్ డొమైన్‌లో? పోచారం శ్రీనివాస్ రెడ్డినే ఇష్టమొచ్చిన కూతలు కూసింది రేవంత్ కాదా? ప్రత్యర్థి శిబిరాల్లోని నాయకులను విమర్శించడం సహజం. 'త్వం శుంఠ, త్వం శుంఠ' అని ఇద్దరూ అనుకుంటేనే కదా ప్రజలకు ఒక అయిడియా వచ్చేది, ఎవరు ఎక్కువ శుంఠలో! కాబట్టి, విమర్శలు అవసరమే కానీ రేవంత్ రెడ్డి 'బిలో ది బెల్ట్' మాటల నుంచి పోచారం కూడా తప్పించుకోలేదు కదా? ఏ రకంగా రేవంత్‌రెడ్డి మంచివాడు? పాలనలోనా, పరిణతిలోనా?కన్యాశుల్కంలో మధురవాణి అంటరు 'సాని దానికి మాత్రం నీతి ఉండొద్దా' అని. 'ఫిరాయింపులు స్థూలంగా తప్పేమీ కావు' అని సామాన్య ప్రజలు కూడా అనుకునే రోజులు కాబట్టి వాటికి పెద్ద విలువ ఏమీ లేదు. అయితే, ఎందుకు ఫిరాయిస్తున్నారనేది ముఖ్యం. ఏమి సాధించడానికి, ఎవరిని బలోపేతం చేయడానికి అనేది ముఖ్యం. ఈ రాష్ట్ర ప్రజల జీవితాలను ఆర్నెల్లలోనే పదేండ్లు వెనక్కు తీసుకుంటున్న కాంగ్రెస్‌కు మద్దతు ఇవ్వడం ముమ్మాటికీ తెలంగాణకు ద్రోహమే! మరోమాట లేదు. తమకూ, తమ కుటుంబానికీ ఎన్నో అవకాశాలు, పదవులు దక్కించుకున్నాయిబీ ఆస్తులు కూడబెట్టుకునిబీ పార్టీలో, ప్రభుత్వంలో అగ్రతాంబూలం అందుకునిబీ కష్టకాలంలో ఫిరాయిస్తున్నరంటే ప్రజలు అసహ్యించుకుంటారు. అలాంటి ముగ్గురు నాయకులను మొన్న పార్లమెంట్

# రాజకీయ అగ్నిపథ్ పథకంపై చర్చించాలి !

హైదరాబాద్,కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అగ్నిపథ్ పథకాన్ని రద్దుచేస్తామని ప్రకటించింది. అయితే అధికారంలోకి రాకున్నా ఇప్పుడు అతిపెద్ద పార్టీగా విపక్ష పార్టీ దీని రద్దు కోసం పోరాడుతామని కాంగ్రెస్ నేతలు ప్రకటించారు. ఈ క్రమంలో అగ్నిపథ్ పథకం రద్దు చేసి మిలిటరీలో యథావిధిగా రిక్రూట్‌మెంట్లు చేపట్టాల్సి ఉంది. ఇందుకు ప్రధాని మోడీయే ముందుగా చొరవ తీసుకోవాలి. అగ్నిపథ్ పథకాన్ని ఓ పెద్ద సంస్కరణగా ప్రధాని మోడీ అభివర్ణిస్తూ వచ్చారు. సంస్కరణలు భవిష్యత్‌లో మంచి ఫలితాలు ఇస్తాయని, కనుక వీటి వెనక ఆందోళనలకు వెరవాల్సిన అసవరం లేదని చెప్పుకొచ్చారు. అయితే ఇది ఏకపక్ష నిర్ణయమని అందరికీ తెలుసు. సంస్కరణలు తిండి పెట్టాలే తప్ప పస్తులుండేలా.. నిరుద్యోగాన్ని పెంచేలా..రోడ్డున పడేసేలా ఉండరాదు. నిజానికి దేశంలో రాజకీయ రిజర్వేషన్లు రావాలి. ఒక్కరు ఒక్కసారి మాత్రమే పదవి పొందేలా..అదికూడా దేశం కోసం ఎలాంటి జీతభత్యాలు లేకుండా పనిచేసేలా చేయాలి. రాజీకాయలను లాభసాటిగా మార్చి.. పదవులను పట్టుకుని వేలాడుతున్న వారు తమకు అనుకూలంగా చట్టాలు చేస్తూ పోతుంటే దేశం ఏమవు తుందో ఏనాడూ ఆలోచించడం లేదు. నిజానికి ఏటా రాజకీయ పదవుల కారణంగా ఎంత ఖర్చవుతుందో లెక్క తీయాలి. పెన్షన్లకు ఎంత ఇస్తున్నారో లెక్క తీయాలి. ఈ దుబారాను అరికట్ట గలిగితే దేశం తప్పకుండా బాగుపడు తుంది. ఆజాదీకా అమృత్ మహోత్సవాలు ఏటా జరుపుకోవచ్చు. దేశంలో ప్రజల ఆందోళనలు అర్థం చేసుకోకుండా పాలన సాగిస్తున్నంత కాలం దేశం ఎప్పటికీ కుదురు కోదు. ఓ వైపు అన్నమో రామచంద్రా అని ప్రజలు అల్లాడు తున్నా..ఆందోళను చేస్తున్నా ..నిరుద్యోగం పెరుగుతున్నా..నాలుగేళ్ల పేరుతో సైన్యంలో ఉద్యోగాలు కల్పిస్తే..వారికి దేశం మీద ఏపాటి భక్తి ఉంటుందో గమనించాలి. ప్రైవేట్ రంగం కూడా ఇదే విధానం అవలంబిస్తే దేశం ఏమవుతుందో ఊహించారా అన్నది మోడీ చెప్పాలి. అడుగ డుగునా అభ్యంతరాలు వ్యక్తమవుతున్నా.. దేశవ్యాప్తంగా ఆందోళనలు, నిరసనలు జరుగుతున్నా.. అన్నింటినీ తోసిరాజని 'అగ్నిపథ్'పై మోదీ ప్రభుత్వం అడుగు ముందుకే అన్న తీరుగా సాగుతున్న వైనం సరికాదు. ప్రభుత్వం ఇప్పుడు బిజెపిది కాదు. ఎన్‌డిఎది అని గుర్తించి, గతంలో తీసుకున్న నిర్ణయాలపై సమీక్షించాలి. సాగుచట్టాల విషయంలోనూ ఇదే విధానం ప్రకటించారు. మోడీ తన పాలనలో మంచి అంటున్న ఏ విషయంలో అయినా చర్చించరు. ఎలా మంచి జరుగుతుందో చెప్పరు. కనీసం తోటి మంత్రులతో అయినా చర్చిస్తారా అంటే చర్చించరు. పార్లమెంటును విశ్వాసంలోకి తీసుకోరు. సాగుచట్టాల విషయంలోనూ ఇదే జరిగింది. జిఎస్టీ విషయంలోనూ ఇదే జరిగింది. నోట్ల రద్దు విషయం లోనూ ఇదే జరిగింది. లాక్‌డౌన్ విషయంలోనూ ఇదే జరిగింది. ఎందుకు..ఎలా అన్నదానికి సమాధానం దొరకదు. ఇలా ప్రభుత్వమే కాంట్రాక్ట్ విధానం అవలంబిస్తే ఇక ప్రైవేట్ రంగాన్ని ప్రోత్సహించిన వారం అవుతామే తప్ప మరోటి కాదు. ఈ ప్రమాదాన్ని ప్రధాని గుర్తించడం లేదు. నాలుగేళ్ల పదవీకాలాన్ని ఎంపిలకు, ఎమ్మెల్యేలకు కూడా ప్రవేశ పెట్టి ఉంటే బాగుండేది. ఇలాంటి నిర్ణయాలపై ఇప్పుడు ఎన్‌డిఎ పునరాలోచన చేయాలి. 40 ఏళ్ల జీవితాన్ని నాలుగేళ్లలో ముగించండి అన్న మోడీ .. రాజకీయంగా కూడా నాలుగేళ్ల పరిమితులు పెడితే బాగుంటుంది. రాజకీయంగా ఎవరు కూడా నాలుగేళ్లకు



మించి పదవిలో ఉండకుండా చట్టం చేయాలి. ఒక్కరు ఒకే దఫా పదవిలో ఉండాలి. ఎమ్మెల్యే కావచ్చు..ఎంపి కావచ్చు.. లేదా ప్రధాని కావచ్చు.. ఇలా చేసి ప్రయోగాత్మకంగా అవంబించాలి. అలాగే ప్రజాప్రతినిధుల పెన్షన్ ఎత్తేయాలి. వారికి ఇతరత్రా ఇస్తున్న అలవెన్సులు రద్దు చేయాలి. దేశం కోసం ప్రతి ఒక్కరూ ఓ నాలుగేళ్ల పాటు రాజకీయ అవకాశం పొందేలా చేయాలి. అప్పుడు దేశం కూడా బాగు పడుతుంది. అప్పుడు వారసత్వ రాజకీయాలను కూడా నిర్మూలించ వచ్చు. రాజకీయాల్లో వారసత్వాలకు అవకాశం లేకుండా కూడా నిర్దేశించాలి. ఇదే పెద్ద సంస్కరణ కాగలదు. ఇది దేశ భవిష్యత్‌కు పునాది కాగలదు. రాజకీయంగా ఎలాంటి లాభాపేక్ష లేకుండా నాలుగేళ్ల పాటు ఎవరైనా సేవ చేసేలా రాజ్యాంగాన్ని సవరించాలి. పదవులను పట్టుకుని ఎంపిలుగా, ఎమ్మెల్యేలుగా వరుసగా నిలబడే విధానం పోవాలి. అప్పుడే అతిపెద్ద సంస్కరణ కాగలదు. మోడీ కూడా ఇలా పాటించి వుంటే అగ్నిఫత్ పథకంపై విమర్శలు వచ్చేవి కావు. అప్పుడు మోడీ సంస్కరణలపై ప్రజలకు విశ్వాసం కలుగుతుంది. ఇదే తరహాలో ఇప్పుడు రాష్ట్రపతి,ప్రధాని,మంత్రులు మొదలు, ఎంపిలు, ఎమ్మెల్యేలకు కూడా ఎన్నికల సంఘం ప్రత్యేక నోటిఫికేషన్ ఇవ్వాలి. పదవులను కుదించాలి. సాధారణ పౌరుడుగా ఉన్న వారెవరైనా వయోపరిమితి మేరకు ఎంపిగా,ఎమ్మెల్యేగా ఒక్కసారి మాత్రమే ..అదికూడా నాలుగేళ్లు మాత్రమే పదవిలో కొనసాగేలా అగ్నిపథ్ పథకాన్ని తీసుకునిరావాలి. అప్పుడే సంస్కరణలకు అర్థం ఉంటుంది. దేశ పురోభివృద్ధికి ఇది పునాది కాగలదు. దేశంలో అవినీతి తగ్గగలదు. ప్రజలకు మేలు చేసే నిర్ణయాలు రావచ్చు. ఎందరో త్యాగధనులు తమ ఆస్తిపాస్తులును అమ్ముకుని, త్యాగం చేసి దేశం కోసం పోరాడి స్వరాజ్యం తెచ్చారు. కానీ తరవాతి కాలంలో వచ్చిన వారు తమకు అనుకూలంగా చట్టాలు చేస్తూ పోతున్నారు. ప్రజలు పాలకులు కాళ్లూ వేళ్లు పట్టుకునేలా చేస్తున్నారు. ప్రజలు అడుక్కునే బిచ్చగాళ్లుగా చూస్తున్నారు. దేశ సంపదను కొల్లగొడుతున్నారు. ప్రత్యేక విమానాలు, ప్రత్యే అలవెన్సులు, ఖర్చులు, విదేశీ పర్యటనలు ఇలా..చెప్పుకొంటూ పోతే లక్షల కోట్ల ధనం వృధా అవుతోంది. రాజకీయంగా ఖర్చు చేస్తున్న మొత్తాన్ని దేశ అవసరాలకు వినియోగించవచ్చు. రాజకీయ దుబారా అరికట్టగలిగితే దేశం సంక్షేమంతో ముందుకు సాగగలదు. అప్పుడు కర్షకులు బాగు పడతారు. ప్రజలు బాగుపడ తారు. దేశంలో నిరుద్యోగం ఉండదు. ఏటా నోటిఫికేషన్లు వస్తాయి. ధరలు దిగివస్తాయి. కాబట్టి ప్రజలతంతా ముక్తకంఠంతో రాజకీయ అగ్నిపథ్ పథకం కోసం డిమాండ్ చేయాలి. అలా తీసుకుని వచ్చేలా పోరాడాలి. అప్పుడే దేశానికి దశదిశ ఏర్పడుతుంది.

# పోలవరం నిర్మాణాన్ని సవాల్‌గా తీసుకోవాలి

ఏలూరు,పోలవరం జాతీయ ప్రాజెక్ట్. దీనిని పూర్తి చేయాల్సిన బాధ్యత కేంద్రానిది. అలాగే సకాలంలో నిధులు విడుదల చేసి పూర్తి చయాల్సి ఉంది. విభజన జరిగి 10 ఏళ్లు పూర్తయ్యింది. అయినా సమస్యలు ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్న చందంగా ఉన్నాయి. సిఎంగా చంద్రబాబు బాధ్యతలు చేపట్టగానే గత సోమవారం పోలవరం సందర్శించి పనుల పురోగతిని తెలుసుకున్నారు. ఇందులో ప్రధానంగా ప్రాజెక్టును పూర్తిచేయడంతో పాటు, అంతే చిత్తశుద్ధితో పునరావాస చర్యలు తీసుకోవాలి. భూములు, ఇళ్లు కోల్పోయిన వారికి గౌరవప్రదంగా పునరావాసం కల్పించాలి. పోలవరం నిర్వాసితులను ఆదుకోవడంలో గత ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యింది. ఈ క్రమంలో పోలవరం పోరుకేక చేపట్టి సమస్యలను ప్రబుత్వాల దృష్టికి తేవడంలో లెఫ్ట్ పార్టీలు బాగా కృషి చేశాయి. పోలవరం నిర్వాసితుల సమస్యలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు కృషి చేశారు. పోలవరం పోరుకేక నిర్వాసితుల్లో కొంత భరోసా కల్పించింది. పోలవరం అవకతవకలు లేదా నిధుల దుర్వినియోగం ఉంటే ఎపి ప్రభుత్వాన్ని నిలదీయవచ్చు. నిధుల దుబారాను అరికట్టవచ్చు. కానీ పోలవరం సందర్శించడం కూడా నేరంగా పరిగణించి దానిని జరుపకూడదన్న రీతిలో గత వైసిపి ప్రభుత్వం చంద్రబాబుపై ఆంక్షలు పెట్టడం అబివృద్దిని అడ్డుకోవడం తప్ప మరోటి కాదు. చంద్రబాబు మళ్లీ అధికారంలోకి వచ్చారు కనుక ఇప్పుడు పోలవరం ప్రధాన బాధ్యతగా తీసుకున్నారు. ఎపి అంటే అమరావతి, పోలవరం అన్న సంకల్పం తీసుకున్న చంద్రబాబు అందుకు అనుగుణంగా ముందుకు సాగాలి. ఇటీవలే పోలవరం నిర్మాణాలను పరిశీలించిన బాబు దాదాపు 70శాతం నిర్మాణాలు తన హయాంలోనే పూర్తి కావచ్చాయని ప్రకటించారు. చంద్రబాబు మొదటినుంచీ పోలవరం ప్రాజెక్టును ఎంతో ప్రతిష్టాత్మ కంగా తీసుకున్నారు. మాట నిలబెట్టుకోవడానికి సర్వశక్తులు ఒడ్డుతున్నారు. ఐదేళ్లయినా జగన్ పోలవరం పూర్తి చేయలేక పోయారు. కేంద్రంలో ఇప్పుడు చంద్రబాబు మళ్లీ చక్రం తిప్పే అవకాశం ఉంది. అందువల్ల పోలవరం నాలుగైదేళ్లలో పూర్తయ్యేలా యుద్ధప్రాతిపదికన ముందుకు సాగాల్సి ఉంది.


# వైసీపీకే బూమరాంగ్ ?

అమరావతి,ఈవీఎంలను ట్యాంపరింగ్ చేశారు అన్న వాదన అర్ధ రహితం అనే అంతా అంటున్నారు. ఈ దేశంలో అనేక ఎన్నికల నుంచి ఈవీఎంలను వాడుతున్నారు. ఈవీఎంల ఫలితాలతో అధికారాలను దక్కించుకున్న వారే ఓడితే వాటి మీద నెపం నెట్టేస్తున్నారు. ఈవీఎంలను ప్రభావితం చేసే నెట్ వర్క్ లేదని వాటికి ఏ రకమైన ఇంటర్నెట్ యాక్సెస్ కానీ ఏ రకమైన రిసీవింగ్ టెక్నాలజీ కానీ లేదని చెబుతున్నా అదే వాదన చేస్తూ తమ ఓటమి నుంచి తప్పించుకోవాలని చూస్తున్నారు.ఏపీలో చూస్తే వైసీపీ అదే వాదన వినిపిస్తోంది. ఈవీఎంల వల్లనే ఓటమి పాలు అయ్యామని అధినేత జగన్ నుంచి అంతా అంటున్నారు జగన్ అయితే బ్యాలెట్ పేపరే బెటర్ అని ట్వీట్ కూడా చేశారు. మొత్తం మీద చూస్తే ఈవీఎంల టాంపరింగ్ మీద డిస్కషన్ జరుగుతున్నా జనాల్లో మాత్రం సరైన రెస్పాన్స్ లేదు. ఎందుకంటే వారు ఎవరికి ఓట్లు వేశారో తెలుసు కాబట్టి.ఇక ఈవీఎంల ట్యాంపరింగ్ అనుకుంటే వైసీపీకి నాలుగు ఎంపీ సీట్లు ఎలా దక్కుతాయని ప్రశ్నిస్తున్నారు. అలాగే 11 ఎమ్మెల్యే సీట్లు కూడా వచ్చేవి కావు కదా అని కూడా అంటున్నారు. ఈవీఎంల ట్యాంపరింగ్ లేదు అని చెప్పడానికి ఒక నిఖార్సు అయిన ఉదాహరణను ముందుకు తెస్తున్నారు.అదేంటి అంటే తిరుపతి లోక్ సభ ఫలితం. అక్కడ టోటల్ గా పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ సీట్లలోనూ వైసీపీ ఓడింది. కూటమి అభ్యర్ధులే విజయం సాధించారు. కానీ ఎంపీ ఎన్నికల్లో మాత్రం వైసీపీ అభ్యర్థి గురుమూర్తి గెలిచారు. ఆయన పదిహేను శాతం మెజారిటీతో విన్ అయ్యారు. మరి ఇదెలా సాధ్యమైంది అని అంటున్నారు.ఈవీఎంలను ట్యాంపరింగ్ చేస్తే ఈ సీటు వైసీపీకి కాకుండా కూటమికి ఇచ్చేవారు కదా అని అంటున్నారు. మరి ఇక్కడే ఫలితాలు కరెక్ట్ గానే వచ్చాయన్న సత్యం బోధపడుతోంది అని అంటున్నారు. అదే విధంగా వైసీపీ గెలిచిన మిగిలిన మూడు ఎంపీ సీట్లలోనూ మెజారిటీ ఎమ్మెల్యేలు ఆ పార్టీ నుంచి గెలవలేదు అన్న సంగతిని గుర్తు చేస్తున్నారు.అరకు ఎస్టీ రిజర్వ్ లోక్ సభ సీటు చూస్తే అక్కడ ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలలో కేవలం రెండు చోట్ల మాత్రమే వైసీపీ గెలిచింది. అయినా కూడా ఎంపీ సీటు వైసీపీ పరం అయింది. అలాగే కడప విషయం తీసుకుంటే అక్కడా ఎమ్మెల్యే సీట్లలో కూటమి అభ్యర్ధులే మెజారిటీ సాధించారు. కానీ ఎంపీ సీటు వైసీపీకి దక్కింది. ఇదే తీరున రాజంపేట లోక్ సభ సీటు కూడా ఉంది.ఇలా చూస్తే ఈవీఎంల ట్యాంపరింగ్ అన్నది ఒక అర్ధరహితమైన వాదనగానే చెబుతున్నారు. ఈసారి ఎన్నికల్లో భారీ మెజారిటీలు కూటమి అభ్యర్ధులకు రావడానికి కారణం వారంతా కసిగా పనిచేశారని అంటున్నారు. అంతే కాదు జనసేన ఓట్ల శాతం ఈసారి కొన్ని జిల్లాలలో ఆరు నుంచి పదిహేను శాతం పైగా పెరిగింది అని గుర్తు చేస్తున్నారు. గోదావరి ఉత్తరాంధ్రాలలో అయితే అది ఏకంగా పద్దెనిమిది శాతంగా కూడా పెరిగింది అని అంటున్నారు.అలా జనసేన ఓట్లు అన్నీ కూటమికి సజావుగా బదిలీ అయ్యాయి. టీడీపీ ఓటు బ్యాంకు గతసారి నలభై శాతం ఉంటే అది ఈసారి 45 శాతంగా పెరిగింది. బీజేపీ ఓటు బ్యాంక్ కూడా గతసారి వైసీపీకి మళ్ళిందని ఇపుడు వెనక్కి వచ్చిందని దాంతో కూటమి ఓట్లు అన్నీ కలిస్తేనే 56 శాతం పైగా ఓటు షేర్ వచ్చిందని దాని ఫలితమే భారీ మెజారిటీలు అని అంటున్నారు.మరో వైపు చూస్తే ఈవీఎంల ట్యాంపరింగ్ అన్న దానిని వైసీపీ నేతలే నమ్మడం లేదు. అమలాపురం ఎంపీగా పోటీ చేసి ఓటమి పాలు అయిన రాపాక వర ప్రసాదరావు అయితే ఈవీఎంల మీద నెపం నెట్టడం శుద్ధ తప్పు అని ఖండించారు. మూడు పార్టీలు కలిశాయి. భారీగా ఓట్లు వారికి పడ్డాయి. అందుచేతనే వైసీపీ ఓడింది అని ఆయన విశ్లేషించారు. మరి కళ్ల ముందు వివరాలు ఇలా ఉంటే ఈవీఎల మీద తప్పు చూపిస్తూ ఆత్మ వంచన చేసుకోవడం వల్ల లాభం కంటే నష్టమే ఎక్కువగా ఉంటుందని అంటున్నారు.

### విధానం మాత్రం మారలేదు

రాజమహేంద్రవరం,'మా తండ్రి ముద్రగడ పద్మనాభం ఇటీవల తన పేరును పద్మనాభరెడ్డిగా మార్చుకున్నారు. ఆయన ఆలోచనా విధానం మాత్రం మార్చుకోకపోవడం ఆందోళనగా ఉంది' అని ఆయన కుమార్తె క్రాంతి.. 'ఎక్స్'లో పేర్కొన్నారు. మాజీ మంత్రి ముద్రగడ ఇటీవల జనసేనాని పవన్ కల్యాణ్‌పై సవాలు విసిరి ఓటమి చెందిన నేపథ్యంలో తన పేరు మార్చుకున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా క్రాంతి స్పందిస్తూ.. మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని ఎప్పుడూ ప్రశ్నించని తన తండ్రికి పవన్‌కల్యాణ్‌ను ప్రశ్నించే అర్హత ఉందా? అని నిలదీశారు. పేరు మార్చుకున్నాక కాపుల గురించి, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ గురించి ఆయనకు ఎందుకని ప్రశ్నించారు. సమాజానికి ఏం చేయాలో పవన్‌కల్యాణ్‌కు స్పష్టత ఉందని, తన తండ్రికి మాత్రమే లేదని అనిపిస్తోందని అన్నారు. శేష జీవితాన్ని ఇంటికే పరిమితం చేసి విశ్రాంతి తీసుకోవాలని సలహా ఇస్తున్నానని, మరో దఫా పవన్‌కల్యాణ్‌ను విమర్శిస్తే గట్టిగా

# సమగ్ర వ్యవసాయ విధానం రావాలి !



న్యూఢిల్లీ,దేశంలో వర్షాభావ పరిస్థితులు రైతాంగాన్ని కుంగదీస్తున్నాయి. నైరుతి వచ్చినా వర్షం చుక్కలేదు. ఎండల తీవ్రతతో పంటలు వేయలేని దుస్థితి నెలకొంది. ప్రాజెక్టుల కింద అక్కడక్కడా పంటలు వేసుకున్నా దేశంలోని చాలా ప్రాంతాల్లో ఇంకా సాగుబడి సాగడం లేదు. ఏరువాక ప్రారంభం నాటికి వర్షాలు పడాలి. కానీ ఏరువాక పున్నమి వచ్చినా ఇంకా వర్షాభావం కొనసాగుతోంది. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో అన్నదాతలు ఆకాశంకేసి చూస్తున్నారు. దీనికితోడు సమగ్ర పంటల విధానంపై ఏ ప్రభుత్వం కూడా చర్చించడం లేదు. రైతులు ప్రభుత్వం వైపు ఎదురుచూడకుండా పంటల విధానాలను ప్రవేశ పెట్టాల్సిన పాలకులు ఈ విషయంలో నిర్లక్ష్యంగా ఉన్నారు. ఈ ఏడాది సాధారణ వర్షపాతం ఉంటుందని వాతావరణ శాఖ ప్రకటించడంతో పరిస్థితి అనుభవిస్తే కానీ తెలియని పరిస్థితి ఉంది. ఈ క్రమంలో ఏ పంట సాగు విస్తీర్ణం ఎలా ఉంటుందన్నది స్పష్టం కానుంది. ప్రధానమంత్రి పంటల బీమా పథకం కింద వరి, మొక్కజొన్న, వేరుశనగ, శనగ పంటలకు వాతావరణ ఆధారిత బీమా పథకంలో భాగంగా మామిడి పంటలకు బీమా వర్తిస్తుంది. మోడీ కావచ్చు..రాష్ట్రాల్లో ముఖ్యమంత్రులు కావాచ్చు...వ్యవసాయ విధానం ప్రకటించడం లేదు. ఏటా పంటల బీమా పథకాలపై రైతులకు అవగాహన కల్పించడంలో వారిని ప్రీమియం చెల్లించేలా ప్రోత్సహించడంలో వ్యవసాయ శాఖ అధికారులు విఫలమవుతున్నారు. దీంతో ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు వారికి పరిహారం అందడం లేదు. తెలుగు రాష్ట్రాలతో పాటు దేశవ్యాప్తంగా ఇదే పరిస్తితి ఉంది. రైతులను చైతన్యం చేయించి వారితో నామమాత్రంగా బీమా సొమ్ము చెల్లించేలా చేయించడంలో అధికారులు విఫలం అవుతున్నారు. ప్రధానంగా బీమా పథకాల వల్ల కలిగే లబ్దిపై వారికి సమాచారం ఉండడం లేదు. అలాగే ఏ పంటకు ఎంత చెల్లించాలన్న సమాచారం కూడా రైతులకు చేరడం లేదు. అలాగే పథకాల అమలుపై రైతుల్లో చైతన్యం కానరావడం లేదు. వడగళ్లు,విలయం సంభవించినప్పుడు ప్రభుత్వాలపై ఆధారపడి పరిహారం అందక లబోదిబోమంటున్నారు. దీనిని తప్పించేందుకు ఫసల్ బీమా వంటి పథకాలు అందుబాటులో ఉన్నాయి. రైతులను చైతన్యం చేయకపోవడం వల్ల ఆశించిన స్థాయిలో బీమాకు నోచుకో వడం లేదని తెలుస్తోంది. గతంలో కనీసం ఇందులో పదిశాతం మంది కూడ బీమా ప్రయోజనాలు పొందలేకపోయారు. వేల మంది రైతులు బీమా ప్రీమియం చెల్లించలేదని సమాచారం. క్షేత్ర స్థాయిలో అధికారులు తగిన రీతిలో రైతులకు బీమా సమాచారాన్ని చేరవేయక పోవడం తోనే బీమాకు దూరమవుతు న్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ విషయంపై విస్తృత ప్రచారం నిర్వహించాల్సిన అవసరం ఉంది. ప్రధానమంత్రి పంటల బీమా పథకంలో ఖరీఫ్, యాసంగి పంటల బీమా ప్రీమియం ధరలు ఖరారయ్యాయి. సీజన్‌కు సంబంధించి బీమా పథకంలో వరి, మొక్కజొన్న, వేరుశనగ, శనగ పంటలతో పాటు మామిడి తోటలను చేర్చారు. అతివృష్టి, అనావృష్టి, వడగండ్లు, ప్రకృతి విపత్తులతో పంటలు దెబ్బతింటే రైతులను ఆదుకోవడంలో బీమా పథకం ప్రధానపాత్ర పోషిస్తోంది. పత్తికి వాతావరణ ఆధారిత బీమా, సోయాబీన్‌కు గ్రామం యూనిట్, జొన్న, కంది, పెసర, మినుము తదితర పంటలకు మండలం యూనిట్‌గా పంట బీమా అమలు చేయనున్నారు. అత్యధికంగా వరి, మొక్కజొన్న , పత్తి, పెసర, మినుము సాగయ్యే అవకాశాలున్నాయని చెబుతున్నారు. పంట రుణం తీసుకునే రైతులు, రుణం అవసరం లేని రైతులు ఈ బీమా పథకాలను వినియోగించుకోవచ్చు. అయితే పంట రుణాలను పొందాలనుకున్న రైతులకు సంబంధించి రుణం అందజేసే సమయంలోనే ప్రీమియాన్ని తీసుకుని మిగతా మొత్తాన్ని సదరు రైతుల ఖాతాల్లో జమ చేస్తారు. రుణాలు పొందని రైతులు నేరుగా బ్యాంకులు, మీసేవ కేంద్రాల ద్వారా బీమా ఏజెన్సీ ప్రతినిధులకు బీమా బీమా ప్రీమియం చెల్లించవచ్చు. పంట నష్టం జరిగితే పరిహారం రావాలంటే నిర్ణీత గడువులో బీమా చెల్లించాలి. ఈ విషయంలో రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలి ప్రతి రైతు ప్రీమియం చెల్లించేలా కృషి చేయాలి. ప్రధానమంత్రి పంటల బీమా పథకానికి సంబంధించి ఎలాంటి సందేహాలున్నా ఏఈవోలు, ఏవోలను సంప్రదించేలా క్షేత్రస్థాయిలో రైతులకు తెలియచేయాలి. పంట రుణాలు తీసుకోని రైతులు నేరుగా ప్రీమియం చెల్లించుకునే వెసులుబాటు ఉంది. మీ సేవా కేంద్రాలు, బ్యాంకులు తదితర వాటి ద్వారా చెల్లించవచ్చు. ఇవన్నీ గ్రామస్థాయిలో ప్రచారం జరగాలి. అప్పుడే పంటలకు తగిన భరోసా దక్కుతుంది. మిర్చి, పత్తి, శనగ తదితర రైతులు నష్టం సంభవించినప్పుడు ఏ విధంగా పరిహారం పొంద వచ్చో గ్రామాల్లో ప్రచార కార్యక్రమాలు చేయాలి. విదేశీ పారిశ్రామికవేత్తలను కాళ్లావేళ్లాపడుతూ వారి ప్రాపకం కోసం పాకులాడే రోజులు పోయేలా రైతులు స్వయం సమృద్ధి సాధించాలి. అందుకు మనకున్న వనరులతో ముందుకు సాగాలి. మనదేశం వ్యవసాయిక దేశం. వ్యవసాయంలో విప్లవాత్మక మార్పులు తీసుకుని రావడం, దాని అనుబంధ రంగాలను ప్రోత్సహించడం వల్ల ఒక్కో రైతు కనీసం వందమందికి ప్రత్యక్షంగా పరోక్షంగా ఉపాధి కల్పించవచ్చు. దీంతో ఆహార ధాన్యాల ఉత్పత్తి పెరగడంతో పాటు, ఎగుమతులకు అవకాశాలు పెరుగతాయి. విదేశీ మారకనిల్వలను సాధించవచ్చు. ఈ సూత్రాన్ని గతంలో ఉన్న ఏ ప్రభుత్వం పాటించడం లేదు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కూడా పాటించడం లేదు. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని ప్రకటించిన మోడీ వారిని రోడ్డున పడేలా చేస్తున్నారు. కేవలం విదేశీ పెట్టుబడులే సర్వస్వం అన్న విధంగా నేతలంతా ఆయా దేశాల ముందు మోకరిల్లుతున్నాయి. కానీ ఏనాడు రైతులకు ఒక్క పైసా విదిల్చడం లేదు. గిట్టుబాటు ధరలు, పంటలకు బీమా తదితర అంశాలను పట్టించుకోవడం లేదు.

### కేబినేట్‌లో ఎందుకు చర్చించలేదు

హైదరాబాద్, గ్రూప్స్ అభ్యర్థుల, నిరుద్యోగుల డిమాండ్లపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు శనివారం బహిరంగ లేఖ రాశారు. గ్రూప్స్ అభ్యర్థులు, నిరుద్యోగులకు క్యాబినెట్ సమావేశంలో న్యాయం చేసేలా నిర్ణయాలు తీసుకుంటుంటారని ఎదురుచూశామని అన్నారు. గ్రూప్ అభ్యర్థులు, నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు, సమస్యల గురించి ఎలాంటి చర్చ లేకుండా క్యాబినెట్ సమావేశం ముగించారని మండిపడ్డారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన మొదటి ఏడాదే రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చి మరిచారని ధ్వజమెత్తారు.

# త్వరలో మంత్రివర్గ విస్తరణ! కొత్తగా ఆరుగురికి అవకాశం



హైదరాబాద్,త్వరలో మంత్రివర్గ విస్తరణ ఉంటుందనే వార్తలు వస్తున్నాయి. దీనికి జులై 2 ముహూర్తం ఖరారైనట్టు సమాచారం. లోక్‌సభ ఎన్నికల కోడ్ ముగియడంతో సీఎం రేవంత్ మంత్రివర్గ విస్తరణపై దృష్టిసారించారని పార్టీ వర్గాలు ద్వారా తెలుస్తోంది. అలాగే ఇప్పటికే ప్రకటించిన 37 నామినేటెడ్ పోస్టుల భర్తీపై అభ్యంతరాలు వ్యక్తం కావడంతో అధిష్ఠానం సూచన మేరకు వాటిలో కొన్ని మార్పులు చేర్పులు చేసి ఫైనల్ చేయనున్నట్టు పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. ఈసారి మంత్రివర్గంలో 6 గురికి చోటు దక్కుతుందని ప్రచారం జరుగుతోంది. వారిలో ఇద్దరు రెడ్డి, ఇద్దరు బీసీ, ఒక్కరు ఎస్టీ చోటు దక్కనున్నదని సమాచారం. మరొకటి మైనారిటీ కి ఇవ్వాలని పార్టీ యోచిస్తున్నా.. మైనార్టీ ఎమ్మెల్యే ఒక్కరూ కూడా లేకపోవ డం తో ఆ స్థానాన్ని ఎస్సీ మాదిగ సామాజిక వర్గానికి దక్కనున్నట్టు సమాచారం. ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ దగ్గరే హెూం, విద్య, మున్సిపల్, కార్మిక శాఖలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఈ నాలుగు శాఖలు కొత్తగా మంత్రివర్గంలో తీసుకునే వారికి కేటాయించే అవకాశం ఉన్నదని అంటున్నారు. మంత్రివర్గంలో చోటు దక్కించుకోవడానికి ఎవరికి వారు ప్రయత్నాలు గట్టిగానే చేస్తున్నారు. మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి విలేకరుల సమావేశంలో ఇష్టాగోష్ఠిగా మాట్లాడుతూ.. మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ముదిరాజ్ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తారని వెల్లడించారు. ఈ మేరకు తనకు సమాచారం ఉన్నదన్నారు.దీంతో బీసీ సామాజికవర్గ కోటాలో ఆయన బెర్త్ ఖాయమైనట్టేనని చెబుతున్నారు. మంత్రిగా మరో బీసీకి అవకాశం దక్కనుండటంతో ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పేరు ప్రముఖంగా వినిపిస్తున్నది. ఇక రెడ్డి సామాజిక వర్గం నుంచి బోధన్ ఎమ్మెల్యే సీనియర్ కాంగ్రెస్‌నేత పీ సుదర్శన్‌రెడ్డి పేరు దాదాపు ఖరారైనట్టే అని సమాచారం. అలాగే హెూం శాఖ బాధ్యతలు ఆయనకే అప్పగిస్తారని టాక్ వినిపిస్తున్నది. అయితే ఇటీవల బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి పార్టీలో చేరారు. ఆయన సేవలను ఉపయోగించుకుంటామని, ఆయనకు ప్రభుత్వంలో ప్రాధాన్యం కల్పిస్తామని సీఎం హామీ ఇచ్చారు. దీంతో ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో ఈ ఇద్దరిలో చివరికి ఎవరికి దక్కుతుందో అన్న వాదనలు ఉన్నాయి. ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డికి ఈసారి మంత్రివర్గంలో చోటు దక్కడం ఖాయమనే చర్చ గాంధీభవన్ వర్గాల్లో జరుగుతున్నది. ఇదే సమయంలో పరిగి ఎమ్మెల్యే రాం మోహన్‌రెడ్డి, మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి తమ వంతు ప్రయత్నాలు చేస్తున్నారు. ఎస్టీ కోటాలో దేవరకొండ ఎమ్మెల్యే బాలూ నాయక్‌కు అవకాశం ఇస్తారని అంటున్నారు.మరొకటి మైనారిటీలు ఇవ్వాలనుకుంటున్నా పార్టీ తరఫున ఎవరూ లేకపోవడంతో ఎస్సీ సామాజికవర్గానికికి దక్కవచ్చని చెబుతున్నారు. అయితే దీనికోసం పోటీ తీవ్రంగానే ఉన్నది. చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి, బీఆర్ఎస్ నుంచి వచ్చిన స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి మంత్రిపదవిని ఆశిస్తున్నారు. మాదిగ సామాజికవర్గానికి కాంగ్రెస్ పార్టీ మొన్నటి లోక్‌సభ ఎన్నికల్లో ఒక్క సీటు ఇవ్వకపోవడంపై వివాదం చెలరేగింది. మోత్కుపల్లి లాంటి ఇప్పుడు కూడా అదే విషయాన్ని ప్రస్తావిస్తున్నారు. ఇప్పటికైనా తమ సామాజికవర్గానికి న్యాయం చేయాలని కోరుతున్నారు. దీంతో ఎస్సీ కోటాలో ఎవరికి ఆ అవకాశం దక్కుతుంది అన్నది వేచి చూడాలి. అంతేకాదు బీఆర్ఎస్ నుంచి 20 ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లోకి వస్తారని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ ఇటీవల సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆ దిశగా ప్రయత్నాలు ఏమైనా జరుగుతున్నాయా? అలా పెద్దమొత్తం బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యేలు వస్తారా? దీనిపై ఎవరితోనైనా సంప్రదింపులు చేశారా? వారికి ఏమైనా హామీ ఇచ్చారా? అన్నది తేలాల్సి ఉన్నది. ఒకవేళ అదే జరిగితే మంత్రివర్గంలో ఇప్పడు ప్రచారం జరుగుతున్న పేర్లలో మార్పులు చేర్పులు ఉండొచ్చు అంటున్నారు.

# రాహుల్ ముందుచూపు...

న్యూఢిల్లీ,ఉత్తరప్రదేశ్‌లో ఉంది రాయ్‌బరేలీలోని తనకే అట్టిపెట్టుకుని కేరళలోని వయనాడ్ నియోజక వర్గాన్ని తన సోదరి ప్రియాంక గాంధీకి అప్పగించడం వెనుక కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ముందుచూపు స్పష్టత. ఉత్తరప్రదేశ్‌లో తిరిగి కాంగ్రెస్ వైభవాన్ని పెంపొందించుకోడానికి, 2027లో జరగనున్న ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీకి ఎక్కువ సీట్లు సాధించడానికి రాయబరేలీ స్థానమే కేంద్రంగా కాంగ్రెస్ మలచుకుంటుంది. ఇప్పుడు కాంగ్రెస్‌కు సురక్షితమైన స్థానంగా పరిగణిస్తున్న వయనాడ్ నుంచి ప్రియాంక గాంధీ విజయం సాధిస్తే నెహ్రూ గాంధీ కుటుంబం నుంచి మొదటిసారి పార్లమెంట్‌కు ముగ్గురు ఒకేసారి పాల్గొనే అవకాశం కలుగుతుంది.దీంతోపాటు ఒకే కుటుంబం నుంచి వారసత్వ రాజకీయాలను కాంగ్రెస్ ప్రోత్సహిస్తోందన్న ఆరోపణలు కూడా వస్తాయి. ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ ఉత్తరప్రదేశ్‌లో ఆరు స్థానాల్లో విజయం సాధించి మళ్లీ కోలుకోగలిగింది. గత ఐదేళ్లుగా దాదాపు ఉనికిని కోల్పోయిన కాంగ్రెస్‌కు ఈసారి ఎన్నికల ఫలితాలు ఊపిరి పోశాయి. ఉత్తరప్రదేశ్ కాషాయనాథుల కంచుకోట అన్న ప్రతిష్టకు బీటలు పడ్డాయి. ప్రధాని కాషాయనాథుల్లో ప్రముఖునిగా, మోడీ అమిత్ షా ద్వయానికి అత్యంత సన్నిహితునిగా పేరు పొందిన ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ సామర్థ్యానికి సవాలుగా ఉత్తరప్రదేశ్‌లోని ఎన్నికల ఫలితాలు ఊహించని అనుభవాన్ని మిగిల్చాయి. ఇక కాంగ్రెస్ కూడా వారికి ఫలితాలు ఇంత అనుకూలంగా వస్తాయని ఊహించలేదు. 2014లో కాంగ్రెస్ రాయ్‌బరేలీ, అమేథీ స్థానాలను సాధించి, ఓట్ల వాటా 7.53% వరకు దక్కించుకోగలిగింది, 2019 లోక్‌సభ ఎన్నికల్లో మాత్రం రాయబరేలీ మినహా అమేథీతో సహా అన్ని స్థానాలను కాంగ్రెస్ కోల్పోయింది.ఆనాడు బిజెపి అభ్యర్థి స్మృతి ఇరానీ చేతిలో రాహుల్ ఓడిపోయారంటే కాంగ్రెస్ ఉనికి అప్పుడు ఏ విధంగా కోల్పోయిందో చెప్పవచ్చు. ఈసారి కాంగ్రెస్ 17 స్థానాల్లో పోటీ చేసి, మిగిలిన స్థానాలను 'ఇండియా' కూటమి అభ్యర్థులకు విడిచిపెట్టింది. పరిమిత స్థానాల్లోనే పోటీ చేసినప్పటికీ ఆరు స్థానాల్లో గెలవగలిగింది. ఓట్ల వాటా 9.46 శాతం పెంచుకోగలిగింది. ఉత్తరప్రదేశ్ దిగువ సభ నుంచి సానుకూల ఫలితాలు రావడంతో పార్లమెంట్ అత్యంత గరిష్ఠ స్థాయిలో పొందగలిగింది. మరో ముఖ్యమైన అంశం ఏమంటే కాంగ్రెస్‌తో పాటు సమాజ్‌వాదీ పార్టీకి ఉత్తరప్రదేశ్‌లో సానుకూల ఫలితాలు రావడంతో ఆ రాష్ట్ర ఓటర్ల మనోభావం బిజెపికి వ్యతిరేకంగా ఉంది.2019లో ఉత్తరప్రదేశ్‌లో బిజెపి 62 సీట్లలో విజయపతాకం ఎగురవేయగా, ఇప్పుడు కేవలం 33 సీట్లనే దక్కించుకోగలిగింది.



దీన్ని బట్టి ఉత్తరప్రదేశ్‌లో కమలనాథులకు ప్రజాదరణ సగానికి సగం తగ్గినట్టుగా ఉంది. ఈ పరిణామాలను పరిశీలించి రాహుల్ దూరదృష్టితో కాంగ్రెస్ ఉనికిని మరింత పటిష్టపర్చుకోడానికి గట్టిగా పని చేయాలన్న లక్ష్యంతో రాయ్‌బరేలీ కోసం విడిచిపెట్టలేదు. దీని ద్వారా ఉత్తరప్రదేశ్‌లోను, హిందీ రాష్ట్రాల్లోనూ తమ పోరాటాన్ని బిజెపిపై కొనసాగిస్తామని, మరిన్ని ఫలితాలు సాధిస్తామని కాంగ్రెస్ స్పష్టమైన సందేశాన్ని అందించింది. ఈ మేరకు 2027 ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎక్కువ స్థానాలను సాధించేందుకు ఇప్పటి నుంచే రంగం సిద్ధం చేస్తోంది.2022లో ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో మొత్తం 403 స్థానాల్లో కాంగ్రెస్ పోటీ చేసినా కేవలం రెండే రెండు స్థానాలను దక్కించుకోగలిగింది. ఓట్ల వాటా కూడా 2.33 పడిపోయింది. ఈ నేపథ్యంలో మిత్రపక్షం సమాజ్‌వాది పార్టీతో కలిసి రాహుల్ రాయ్‌బరేలీలో తమ పట్టు గట్టిగా నిలదొక్కుకోవాలని ఆకాంక్షిస్తున్నారు.అందుకే రాయ్‌బరేలీ రానున్న అసెంబ్లీ ఎన్నికలకు రాహుల్ వ్యూహాత్మక కార్యస్థాన కేంద్రంగా రూపుదిద్దుకోనున్నది. కేరళలోని వయనాడ్ స్థానం గురించి రాహుల్ పదేపదే భావోద్వేగ సంబంధంగా అభివర్ణించడం ఈ సందర్భంగా ప్రస్తావించడం అవసరం. 2019లో కాంగ్రెస్ ఉత్తరప్రదేశ్‌లో దాదాపు తుడిచిపెట్టుకుపోయినప్పుడు వయనాడ్ స్థానమే రాహుల్‌ను ఆదుకోగలిగింది. తమ కుటుంబానికి కంచుకోటగా ఉంటున్న అమేథీ కూడా రాహుల్‌కు దూరమైనప్పుడు కేరళలోని కాంగ్రెస్ నాయకుల కోసం యుడిఎఫ్ ఆసరా కల్పించింది. అందుకనే కాంగ్రెస్‌కు సురక్షితమైన స్థానంగా విశ్వసిస్తోన్న వయనాడ్ నుంచి ఉప ఎన్నికకు పోటీ చేయడానికి రాహుల్ ప్రోద్బలంతో ప్రియాంక గాంధీ సిద్ధమయ్యారు.

# అమరావతితో మాత్రమే కాదు సుమా ?

అమరావతి,ఏపీలో మూడు ప్రాంతాలు ఉన్నాయి. ఈ రీజియన్లలో ప్రజల ఆకాంక్షలు ఆశలు బలంగా ఉంటాయి. సెంటిమెంట్లు కూడా ఎక్కువ అని చెప్పాలి. ప్రజలు ఇస్తున్న తీర్పుని రాజకీయ పార్టీలు సరిగ్గా అర్థం చేసుకోలేకపోవడం వల్లనే వరసగా అధికార పార్టీలు గత రెండు ఎన్నికల్లోనూ ఓటమిని చూసాయని అంటున్నారు.విభజన తరువాత ఏపీలో జరిగిన ఎన్నికల్లో 2014లో టీడీపీ అధికారంలోకి వచ్చింది. చంద్రబాబుకు గురుతర బాధ్యతను జనాలు పెట్టారు. ఆయన మంచి రాజధానిగా అమరావతిని కట్టాలని అనుకున్నారు. దానిని ప్రపంచ రాజధానిగా డిజైన్ చేశారు. దానికోసం 53 వేల ఎకరాల భూములను సేకరించారు.అయితే బాబు వేసుకున్న భారీ కాన్వాస్ కి ఏపీ బడ్జెట్ కి పొంతన కుదరక అయిదేళ్ళ సమయం చాలక చాలా ఇబ్బందులు వచ్చాయి. ఈ లోగా అమరావతి జపంతో మిగిలిన ఉత్తరాంధ్రా రాయలసీమ వాసులకు కోపాలు వచ్చాయి. అంతా అక్కడేనా అంటూ వారు కన్నెర్ర చేశారు.అలా వచ్చిన యాంటీ సెంటిమెంట్ టీడీపీని 2019లో ఓడించింది. జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. అయితే జగన్ ప్రజల తీర్పుని సవ్యంగా అర్థం చేసుకోలేకపోయారు. ఉత్తరాంధ్రా రాయలసీమ వాసులు అమరావతికి వ్యతిరేకం అని ఆయన అనుకున్నట్లుగా ఉన్నారు దాంతో మూడు రాజధానుల కాన్సెప్ట్ తెర మీదకు తెచ్చారు. అయితే అది న్యాయ వివాదాలలో చిక్కుకుని అతీ గతీ లేకుండా పోయింది. దాంతో పాటు పాలకుల చిత్తశుద్ధి కూడా జనాల్లో డౌట్లు పెంచింది.మూడు ముక్కలాటతో రాజకీయాన్ని పండించుకోవడం తప్ప తమకు ఒరిగేది లేదని అటు సీమ ఇటు ఉత్తరాంధ్ర యాంటీ అయ్యారు. అమరావతి వాసులు సరేసరి. మొత్తానికి 2024 ఎన్నికల్లో వైసీపీకి దారుణమైన ఓటమి పలకరించింది అంటే దానికి రాజధాని వ్యవహారమే సింహ భాగం ఉంటుందని చెప్పక తప్పదు.ఇంతకీ ఉత్తరాంధ్రా రాయలసీమ వాసులు కోరుకున్నది అమరావతి రాజధానిని తీసేయమని కాదు. అక్కడ రాజధానికి ఈ రెండు ప్రాంతాలూ అనుకూలమే. దాన్ని అలా కొనసాగించి ఏపీకి మంచి రాజధానిని చూపిస్తూనే తమ ప్రాంతాలను అభివృద్ధి చేయమని. అలాగే అన్నీ అమరావతి చుట్టూనే పెట్టకుండా తమ ప్రాంతాలలోనూ ప్రభుత్వ కార్యాలయాలు ఏర్పాటు చేయమని.అలా చూసుకుంటే శ్రీభాగ్ ఒప్పందం ప్రకారం రాజధాని అయినా



లేదా హైకోర్టు అయినా కర్నూల్ కి ఇవ్వాలి. అమరావతిని రాజధానిగా చేస్తున్నారు కాబట్టి కర్నూల్ కి హైకోర్టు ఇవ్వాల్సి ఉంటుంది. ఆ దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్రంతో సంప్రదించి సీమ వాసులకు న్యాయం చేయాల్సి ఉంది.అదే విధంగా విశాఖకు హైకోర్టు బెంచ్ అయినా ఇవ్వాలని డిమాండ్ ఉంది. అలాగే పరిశ్రమలు విశాఖలో ఎక్కువగా వచ్చేలా చూడడం, విశాఖను ఏపీలో మెగా సిటీగా అభివృద్ధి చేయడం, ఉత్తరాంధ్రాలో కూడా అభివృద్ధి ఫలాలు అందించడం చేయాలి. ఇక రాయలసీమ నాలుగు జిల్లాలలోనూ ఆయా ప్రాంతాలకు తగిన విధంగా ప్రభుత్వ ఆఫీసులను తరలించడం పరిశ్రమలు అభివృద్ధి వంటివి చేయడం కూటమి ప్రభుత్వ బాధ్యతలు.అన్నీ అమరావతి అని 2014 నుంచి 2019 దాకా వినిపించిన స్లోగన్ ని ఆపేసి సమగ్రమైన అభివృద్ధి దిశగా కూటమి పాలకులు అడుగులు వేయాల్సి ఉంది. లేకపోతే మళ్లీ ఈ రెండు రీజియన్లలోనూ అసంతృప్తి పెరిగి అది రాజకీయంగా టీడీపీకే ఇబ్బందిగా మారుతుంది అని అంటున్నారు. మొత్తం మీద రెండు ఎన్నికల తరువాత చూస్తే అమరావతి రాజధాని విషయంలో ఏపీ మొత్తంగా అంతా ఏకగ్రీవంగా అంగీకరించిన వాతావరణం అయితే ఏర్పడింది.దానిని ప్రాతిపదికగా తీసుకుని వెనకబడిన ఉత్తరాంధ్రా రాయలసీమలోని ఏడు జిల్లాలకు ఏమి చేయాలి,విభజన హామీలు చట్టంలో ఉన్న వాటి ప్రకారం ఏ విధంగా న్యాయం చేయాలి అన్నది కూటమి పెద్దలే ఆలోచించాల్సి ఉంది.

# చంద్రబాబుతో పోటీ.. రేవంత్ వ్యూహం ఇలా ఉందా...?



హైదరాబాద్,తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తాజాగా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తాను ఇప్పటి వరకు రోజుకు 12 గంటలు కష్టపడుతు న్నానని తెలిపారు. తద్వారా రాష్ట్రాన్ని గాడిలో పెట్టే ప్రయత్నం చేస్తున్నట్టు చెప్పారు. అయితే.. ఏపీలో చంద్రబాబు కూటమి ప్రభుత్వం వచ్చిన దరిమిలా.. అక్కడ చంద్రబాబు రోజుకు 18 గంటల పాటు కష్టపడుతున్నారని.. దీంతో ఏపీ అభివృద్ధిలో దూసుకుపోవడం ఖాయమని చెప్పారు. ఈ నేపథ్యంలో ఏపీతో తెలంగాణ కూడా పోటీ పడాల్సిన అవసరం ఉందన్నారు.అంతేకాదు.. ఏ చిన్న అజాగ్రత్తగా ఉన్నా.. తెలంగాణ వెనుకబడి పోతుందని రేవంత్ చెప్పారు. ఈ నేపథ్యంలో తాను కూడా.. రోజుకు 18 గంటలు పనిచేసేందుకు మానసికంగా సిద్ధమైనట్టు రేవంత్ రెడ్డి చెప్పారు. ఆ విధంగా అధికారులు.. మంత్రి వర్గ సహచరులు కూడా.. రోజుకు 18 గంటలపాటు కష్టపడేలా సిద్ధం కావాలని ఆయన సూచించారు. ఏపీతో పోటీ పడాల్సిన అవసరం ఇప్పుడు వచ్చిందని రేవంత్ రెడ్డి చెప్పారు. రాష్ట్రం పెట్టుబడుల సమీకరణ.. ఇతర ప్రాజెక్టుల నిర్మాణం వంటివి తీసుకున్నప్పుడు.. ఏపీతో గత ఐదేళ్లలో పెద్దగా పోటీ పడే అవకాశం రాలేదని.. కానీ, ఇప్పుడు అక్కడ చంద్రబాబు వచ్చిన తర్వాత.. పోటీ పడాల్సిన అవసరం వచ్చిందని రేవంత్ చెప్పారు.కాగా, ఈ నెల 12న ఏపీ నూతన ముఖ్యమంత్రిగా చంద్రబాబు బాధ్యతలు చేపట్టారు. ఆ వెంటనే ఆయన పోలవరం సందర్శనకు వెళ్లారు. ఉదయం 10 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు అక్కడే ఉండి.. పోలవరం ప్రాజెక్టు తీరుతెన్నులను పరిశీలించారు. ఆ తర్వాత.. అమరావతి పర్యటనకు వెళ్లారు. అప్పుడు కూడా ఉదయం 10 గంటలకు పర్యటన ప్రారంభించి సాయంత్రం 5 గంటల వరకు అమరావతిలోనే ఉన్నారు. ఆ తర్వాత.. మంత్రి వర్గ శాఖలు కేటాయించడం, స్పీకర్ ఎన్నిక, సభల నిర్వహణ, పార్టీ పరంగా కొత్త అధ్యక్షుడిని ఎన్నుకోవడం.. ఇలా నిత్యం బిజీబిజీగా గడిపిన విషయం తెలిసిందే. ఇక, త్వరలోనే చంద్రబాబు జిల్లాల పర్యటనను ప్రారంభించనున్నారు.

వ్యూహం ఏంటి?

రేవంత్ రెడ్డి ఇలా తాను 18 గంటలు కష్టపడతానని.. చంద్రబాబుతో పోటీ పడతానని చెప్పడం వెనుక చాలా పెద్ద వ్యూహమే ఉందని అంటున్నారు పరిశీలకులు. ఎందుకంటే.. అమరావతి డెవలప్మెంట్‌పై బాబు దృష్టి పెట్టిన తర్వాత..ఇప్పుడిప్పుడే పుంజుకుంటున్న హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగం దెబ్బతినే అవకాశం ఉంది. అదేసమయంలో పెట్టుబడులపైనా ప్రభావం పడుతుంది. ఇక, వలసలు కూడా పెరుగాయి. వీటిని ముందుగానే అంచనా వేసుకున్న రేవంత్.. చాలా వ్యూహాత్మకంగా.. మీరు ఎవరూ వెళ్లొద్దు.. అక్కడ ఉన్నట్టుగానే ఇక్కడ కూడా.. పాలనా వ్యవస్థను తీసుకువస్తాం.. అని చెప్పకనే చెబుతున్నారు. మరి ఈ వ్యూహం ఏమేరకు సక్సెస్ అవుతుందో చూడాలి.

# పులివెందుల ట్రిప్ తో కొత్త ఉత్సాహంలో జగన్!



అమరావతి,మూడు రోజుల పులివెందుల నియోజకవర్గంలో పర్యటనను పెట్టుకున్న వైసీపీ అధినేత.. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిలో కొత్త ఉత్సాహం ఉరకలేస్తుందన్న మాట వినిపిస్తోంది. ఎన్నికల్లో దారుణ పరాజయాన్ని మూట కట్టుకోవటం.. సింగిల్ డిజిట్ ప్రమాదాన్ని త్రుటిలో తప్పించుకొని.. కేవలం పదకొండు సీట్లకు పరిమితం కావటం తెలిసిందే. వైనాట్ 175 అంటూ ప్రచారం చేపట్టి.. కీలకమైన పోలింగ్ ముగిసిన తర్వాత 2019లో సాధించిన 151 కంటే నాలుగు సీట్లు అధికంగా తెచ్చుకుంటామన్న మాటను ఐప్యాక్ సభ్యులతో జగన్ పంచుకోవటం తెలిసిందే.అంతటి ఆత్మవిశ్వాసంతో ఉన్న ఆయనకు ఎన్నికల ఫలితాలు శరాఘాతంగా మారాయి. కలలో కూడా ఊహించని పరాజయం ఆయన్ను పలుకరించింది. దీంతో.. ఆయన తీవ్ర అసంత్రప్తితో ఉన్నారు. ఒక విధంగా చెప్పాలంటే పరాజయ షాక్ నుంచి ఆయన కోలుకోలేనట్లుగా తెలుస్తోంది. ఐదేళ్ల తమ పాలనలో వ్యూహాత్మకంగా వివిధ పథకాలతో లబ్ధిదారులను లక్ష్యంగా చేసుకొని.. వారికి ఎలాంటి ఇబ్బంది రాకుండా చూసుకున్నప్పటికీ ఇంత దారుణ ఓటమి ఎలా? అన్నది అర్థం కాని ఫజిల్ గా మారింది.దీంతో ఆయన తీవ్రమైన నిరాశలోకి వెళ్లినట్లుగా చెబుతున్నారు. ఈ కారణంగానే.. ఎమ్మెల్యేగా అసెంబ్లీకి ప్రమాణానికి వచ్చిన జగన్.. అక్కడ ఎక్కువసేపు ఉండలేక వెళ్లిపోయినట్లుగా చెబుతారు. నిజానికి ఆయన మరికొంతసేపు అసెంబ్లీ ప్రాంగణంలో ఉండి.. పార్టీ నేతలతో కాస్తంత ఎక్కువసేపు గడిపితే బాగుండన్న మాట వినిపించింది. అయితే.. వాటిని పట్టించుకోకుండా తన మానాన తాను తాడేపల్లి ఇంటికి వెళ్లిపోవటం తెలిసిందే.ఎమ్మెల్యేగా ప్రమాణస్వీకారం చేసిన తర్వాతి రోజున తాను ప్రాతినిధ్యం వహిస్తున్న పులివెందుల నియోజకవర్గంలో పర్యటించేందుకు సొంత జిల్లాకు వెళ్లిపోయారు. హైదరాబాద్ నుంచి బయలుదేరిన సమయంలో జగన్ మూడ్ కు.. పులివెందులకు వచ్చేసరికి ఆయన మూడ్ పూర్తిగా మారిపోయిందని చెబుతున్నారు. దీనికి కారణం.. ఆయన ఏ మాత్రం ఊహించని రీతిలో ప్రజలు జగన్ కు అండగా నిలిచామన్న సంకేతాన్ని తమ రాకతో చెప్పేశారు. అశేష ప్రజానీకం పులివెందులకు తరలి వచ్చిన వైనం జగన్ కు కొత్త టానిక్ గా మారిందంటున్నారు.దారుణ పరాజయం వేళ.. కాస్తంత ఊరట దక్కితే చాలనుకున్న దానికి భిన్నంగా.. భారీ ఎత్తున సాంత్వన కలిగేలా పులివెందుల ప్రజలు వ్యవహరిచారన్న మాట వినిపిస్తోంది. మూడు రోజుల పులివెందుల పర్యటన జగన్ కు కొత్త శక్తిని ఇవ్వటమే కాదు.. భారీగా వెల్లువెత్తిన ప్రజాభిమానం ఆయన ఆలోచనా తీరు మీద కూడా ప్రభావితం చేస్తుందన్న మాట ఆయన సన్నిహితుల నోటి నుంచి వినిపిస్తోంది. మొత్తానికి పులివెందుల ట్రిప్.. జగన్ కు సరికొత్త ఎనర్జీని అందించిందని మాత్రం చెప్పక తప్పదు.

**అనర్హులు కార్డులు ఉంటే వాపస్ చేయాలి**

ఖమ్మం,అక్రమంగా, అర్హత లేకున్నా రేషన్ కార్డ్ కలిగివుంటే సరెండర్ చేయాలని రెవెన్యూ, గృహనిర్మాణశాఖ మంత్రి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సూచించారు. అనర్హులు కార్డుఉల పొందితే అర్హులకు ప్రయోజనాలు దెబ్బతింటాయని అన్నారు. అనర్హులైన వారు తప్పుకుంటే మంచిదన్నారు. ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గంలోని నేలకొండపల్లి మండలంలో మంత్రి పర్యటించారు.

# అసెంబ్లీ ఎన్నికలు ... మోడీ ప్రభుత్వానికి సవాల్

న్యూఢిల్లీ,ఈ ఏడాది చివర్లో మూడు రాష్ట్రాలలో అసెంబ్లీ ఎన్నికలు రాబోతున్నాయి. అవి ఎంతో కీలకమైనవిగా ఉన్నాయి. వీటిలో మహారాష్ట్ర చాలా ప్రాధాన్యత కలిగినది. ఈ ఏడాది నవంబర్ 26తో ప్రస్తుత అసెంబ్లీ గడువు ముగిసిపోతోంది. అంటే కేవలం అయిదు నెలలు మాత్రమే గడువు ఉంది.మహారాష్ట్రలో గత అయిదేళ్లలో ఎన్నో రాజకీయ పరిణామాలు చోటు చేసుకున్నాయి. మొదట్లో బీజేపీ ప్రభుత్వం ఏర్పడింది. అది రోజుల వ్యవధిలోనే గతించింది. ఆ తరువాత ఏడాదిన్నర పాటు శివసేన అధినేత ఉద్ధవ్ థాక్రే సీఎం గా మహా కూటమి ఏర్పడింది. దానిని 2022లో కూల్చి ఏక్ నాథ్ షిండేని సీఎం గా చేస్తూ బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు అయింది.అయితే ఈ చీలికలు రాజకీయ ఫిరాయింపుల కంపుని చూసిన మహారాష్ట్ర ప్రజలు తాజాగా జరిగిన లోక్ సభ ఎన్నికల్లో బీజేపీ కూటమి ప్రభుత్వాన్ని తిప్పికొట్టారు కేవలం ఎంపీలు మాత్రమే అధికార కూటమికి వస్తే కాంగ్రెస్ ఎన్సీపీ శివసేనలకు 31 ఎంపీలు వచ్చాయి.ఈ ఫలితాలను అసెంబ్లీకి అన్వయించుకుంటే వచ్చేది శివసేన ఉద్ధవ్ థాక్రే నాయకత్వంలోని విపక్ష కూటమి ప్రభుత్వం అని అంటున్నారు. అది కనుక జరిగితే బీజేపీ కేంద్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వం మీద ప్రభావం చూపిస్తుందని అంటున్నారు.ఇక హర్యానాలో కూడా ఈ ఏడాది నవంబర్ 4తో ప్రభుత్వ పదవీకాలం పూర్తి అవుతుంది. అక్కడ బీజేపీ ప్రభుత్వమే ఉంది. కానీ యాంటీ ఇంకెంబెన్సీ ఉంది . పైగా 2019లో బీజేపీకి మెజారిటీ సీట్లు రాలేదు. దాంతో జేజేపీ పార్టీతో కలసి ప్రభుత్వం ఏర్పాటు చేసింది. అయితే లుకలుకలు స్టార్ట్ కావడంతో అక్కడ సీఎం గా ఉన్న మనోహర్ ఖట్టర్ ని తెచ్చి కేంద్ర మంత్రిని చేశారు.ఈసారి అక్కడ బీజేపీ గెలిచే అవకాశాలు ఎంతవరకూ ఉన్నాయన్నది చూడాల్సి ఉంది. అలాగే వచ్చే ఏడాది జనవరి 5తో జార?ండ్ అసెంబ్లీకి కాల పరిమితి ముగుస్తోంది. దానికి కూడా కలుపుకుని ఈ ఏడాది చివరిలో ఎన్నికలు నిర్వహించేందుకు ఎన్నికల సంఘం షెడ్యూల్ రిలీజ్ చేస్తుందని అంటున్నారు. జార?ండ్ లో జార?ండ్ ముక్తీ మోర్చా ప్రభుత్వం ఉంది. హేమంత్



సోరెన్ ని అరెస్ట్ చేసి ఉంచారు. ఈసారి జార?ండ్ లో గెలవాలని బీజేపీ చూస్తోంది. కానీ హేమంత్ సోరెన్ అరెస్ట్ తో సానుభూతి పెరిగింది అని అంటున్నారు.దాంతో పాటు కాంగ్రెస్ వామపక్షలు బలంగా ఉన్నాయి. ఇక్కడ విపక్ష కూటమి గెలిస్తే బీజేపీకి దెబ్బ అని అంటున్నారు. వీటితో పాటుగా వచ్చే ఏడాది ఫిబ్రవరిలో ఢిల్లీ, నవంబర్ లో బీహార్ అసెంబ్లీ ఎన్నికలు ఉన్నాయి. బీహార్ లో ఎన్డీయే కూటమి అధికారంలో ఉంది. ఇక్కడ ఇండియా కూటమి కూడా బలంగా ఉంది. పైగా నితీష్ కుమార్ జంపింగుల పట్ల జనంలో చర్చ సాగుతోంది.పరిణామాలు మారితే అపుడు ఎన్డీయే కూటమికి ఇబ్బందులే అని అంటున్నారు. ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ అని అరెస్ట్ చేయడంతో ఆ సానుభూతి ఆప్ కి కలసి వచ్చి మళ్లీ అధికారంలోకి రావచ్చు అంటున్నారు. ఇలా దాదాపు ఏడాది వ్యవధిలో అయిదు అసెంబ్లీలకు ఎన్నికలు ఉన్నాయి. ఇందులో మహారాష్ట్ర, బీహార్ వంటి పెద్ద స్టేట్స్ తో పాటు హర్యానాని నిలబెట్టుకుని మెజారిటీ గెలిస్తే కేంద్రంలో ఎన్డీయే కూటమికి ఇబ్బంది ఉండదని అంటున్నారు. లేకపోతే మాత్రం ఈ ఫలితాలు ఢిల్లీలో మోడీ ప్రభుత్వానికి సవాల్ విసిరే ప్రమాదం ఉందని అంటున్నారు.

Printed, Published and Owned by UPPUGALLA SANTHOSH KUMAR H.NO. 10-19/286/1, RAVINDRA NAGAR COLONY, NAGARAM VILLAGE, KEESERA MANDAL, DIST.RANGA REDDY, PIN -500083, TELANGANA, Printed at SRI SAI GRAPHICS 9-52/3, ROAD NO.8, S.V.NAGAR, NAGARAM KEESARA, DIST. RANGA REDDY, PIN -500083, TELANGANA . RNI No : TELTEL/2015/66279 Editor : UPPUGALLA SANTHOSH KUMAR Cell : +918247019090. Email : agranetha@gmail.com